


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :233 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 27 - ఫిబ్రవరి - 2026

## చిన్నారుల భద్రత కోసం పటిష్ట చర్యలు: డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా




సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు.

ఏపీ వ్యాప్తంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించినట్లు తెలిపారు.

అమరావతి, ఫిబ్రవరి 26: సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ఏపీ వ్యాప్తంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన 'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను మంగళగిరి డీజీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. మిగతా..2లో

## తెలంగాణలో 45 మంది ఐఏఎస్ ల బదిలీ




- రాహుల్ బొజ్జాకు సాధారణ పరిపాలన శాఖ బాధ్యతలు
- పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్
- రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్
- యాదాద్రి భువనగిరి జిల్లా కొత్త కలెక్టర్‌గా అనురాగ్ జయంతి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 45 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ బదిలీలలో భాగంగా అత్యంత కీలకమైన సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) బాధ్యతలను రాహుల్ బొజ్జాకు అప్పగించారు. మిగతా..2లో

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ.. వేల కోట్లతో పార్కులా




- మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఈటల మండిపాటు
- పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కుంటున్నారని విమర్శ
- ఈ పరిణామాలపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టిస్తాం



- వెలుగుమట్ల భూదాన్ భూ బాధితులను కలిసిన కేటీఆర్
- 60 ఎకరాల భూమిపై ముగ్గురు మంత్రుల కన్ను పడిందని ఆరోపణ
- పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చేశారని మండిపాటు

హైదరాబాద్: ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్లు 4000 మంది పోలీసుల పహారాలో పేదల ఇళ్లను కూల్చివేయడం ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. బాధితులకు అండగా ఉంటామని, బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని ఆయన భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులే ఈ అక్రమాలకు సూత్రధారులని కేటీఆర్ ఆరోపించారు. సుమారు 60 ఎకరాల విలువైన భూదాన్ భూములపై మంత్రుల కన్ను పడిందని, వారి అక్రమ సంపాదన కోసమే పేదలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు నేరుగా ఇక్కడికి వచ్చి బాధితులకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏ తప్పు జరగనప్పుడు ఆర్డీవోను ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించిన ఆయన, ఒక అధికారిని బలిపశువు చేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు పేదల ఉసురు తగిలి తీరుతుందని, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మంత్రుల వైఖరిని అసెంబ్లీలోనూ, కౌన్సిల్‌లోనూ ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. పట్టాలు సక్రమంగా ఉన్నా, కేవలం కాంగ్రెస్ నేతల వంకర బుద్ధితోనే ఈ దాడులు జరిగాయని ధ్వజమెత్తారు. "ఒకప్పుడు దేశంలో ఒరిజినల్ గాంధీలు ఉండేవారు, ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు తయారయ్యారు" అంటూ ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చిన పాపం మంత్రులను విడిచిపెట్టదని అన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అభ్యర్థుల వెలిడిక్టరీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఎంపికైన అభ్యర్థుల భవితవ్యంపై అనిశ్చితి తొలగిపోయిన విషయం తెలిసిందే.
- అర్హత పరీక్ష ఇంగ్లీష్ తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది.
- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి గ్రూప్ -1 అధికారులైన మీరంతా రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు.




## గోదావరి పుష్కరాలపై ఏపీ క్యాబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు..




- ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన 2027 గోదావరి పుష్కరాలపై క్యాబినెట్ సబ్ కమిటీ
- సచివాలయం 5వ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో భేటీ అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు..

అమరావతి, ఫిబ్రవరి 26 : ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన 2027 గోదావరి పుష్కరాలపై క్యాబినెట్ సబ్ కమిటీ ఇవాళ(గురువారం) సచివాలయం 5వ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో భేటీ అయింది.

## ఎప్ స్టీన్ ఫైల్స్ తో అమెరికా ఒత్తిడి ట్రేడ్ డీల్ వల్ల మన రైతులే బలి

- భారత్ , అమెరికా వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ట్రేడ్ డీల్ వల్ల భారత రైతులు బలి అవుతున్నారని ఆరోపణలు



ఢిల్లి : భారత్ -అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని బెదిరించడానికి ఎప్ స్టీన్ ఫైళ్లను అమెరికా అధ్యక్షుడు ఉపయోగించారని ఆరోపించారు. ఈ ఒప్పంద వల్ల భారత రైతులు బలి అవుతున్నారని ఆరోపించారు. గురువారం కేరళ కన్నూర్ జిల్లాలోని పెరవూరులో రైతుల మహాసభను నిర్వహించారు. ఈ సభలో మాట్లాడుతూ కేంద్రంపై ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

### 'రైతులే దేశానికి పునాది'

'రైతులే దేశానికి పునాది. ఈ సాధారణ వాస్తవాన్ని కేంద్రం అర్థం చేసుకోవడం లేదు. ఐటీ వంటి ఇతర రంగాలపై సుదీర్ఘ ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ పునాది బలోపేతం చేయకుండా ఏం నిర్మించలేం. పునాదిని గౌరవించకపోతే ఏదీ నిలబడదు. మిగతా..2లో

## రాహుల్ ఏజ్ పెరుగుతోంది కానీ ఆ గద్దె దక్కదు'

- కాంగ్రెస్ కు బీజేపీ కౌంటర్ ఎటాక్ ఇజ్రాయెల్ లో ప్రధాని మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ విమర్శలు
- రాహుల్ గాంధీ లక్ష్యంగా బీజేపీ ఘాటు వ్యాఖ్యలు



ఢిల్లి : ఇజ్రాయెల్ పార్లమెంట్ లో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ చేసిన విమర్శలను బీజేపీ గురువారం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీకి వయసు అయిపోతోందని, ఆయనకు ప్రధాని అయ్యే అవకాశం లేనందున కాంగ్రెస్ అసంతృప్తితో ఉందని ఎద్దేవా చేసింది. "రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం పూర్తిగా రాజీపడ్డారు. దేశ తొలి ప్రధానిగా ఉన్న సమయంలో జవహర్ లాల్ నెహ్రూ భారత భూభాగాలను చైనా, పాకిస్థాన్ లకు ఎందుకు కానుకగా ఇచ్చేశారో కాంగ్రెస్ దేశానికి చెప్పాలి" అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు.

### నెతన్యాహు సర్కార్ కు మద్దతా

అంతకుముందు, ఇజ్రాయెల్ పార్లమెంట్ లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని కాంగ్రెస్ తప్పుబట్టింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును మోదీ నిస్సిగ్గుగా సమర్థించారని విమర్శించింది. "గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న, వేలాది మంది పాలస్తీనియన్లను మిగతా..2లో

## దక్షిణాదిపై జనసేన గురి: 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' లక్ష్యంగా నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సభ్యత్వ సమరభేరి




- మూడో విడత సభ్యత్వ నమోదుకు జనసేన శ్రీకారం
- ఏపీ, టీజీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఉద్యమి, సాధక్, ప్రదాత పేర్లతో మూడు వర్గాలుగా సభ్యత్వాలు

అమరావతి : రాజకీయాల్లో సరికొత్త మార్పు కోసం జనసేనాని పవన్ కల్యాణ్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.

## పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు

- ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు
- వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం
- నీళ్లు రాకుండానే వెలిగొండకు రిబ్బన్ కట్ చేసి గత పాలకులు క్రెడిట్ కొట్టేశారు
- రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై త్వరలోనే బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడి
- ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే లక్ష్యమని స్పష్టీకరణ
- శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో చంద్రబాబు ప్రసంగం




అమరావతి : పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, దీనిపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద జలాలను మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తరలిస్తామని ఆయన శాసనసభలో వివరించారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు తాము ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. ఈ అనుసంధాన ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం నాడు శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

### మే 15కే నారుమళ్లకు నీళ్లు

రాష్ట్రంలో నీటి భద్రతకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళుతోందని చంద్రబాబు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులకు నీరే కీలకమని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 793 టీఎంసీల నీరు నిల్వ ఉందని, అందుకే ఈసారి పంటల సీజన్‌ను ముందుకు జరిపి, వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళిక రచించామని ప్రకటించారు.

## జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది



- రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసనమండలిలో తీవ్ర వాగ్వాదం
- వైసీపీ హయాంలోనే పనులు ఆగిపోయాయని మంత్రులు నిమ్మల, పయ్యావుల వెల్లడి
- సీమకు ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదని, ఆయనో రాయలసీమ ద్రోహి అని విమర్శ
- తమ ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించామన్న మంత్రులు
- ఎన్జీటీ ఆదేశాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని తీవ్ర ఆరోపణలు మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## రాహుల్ ఏజ్ పెరుగుతోంది- కానీ ఆ గద్దె దక్కదు‘

ఆకలితో అలమటించేలా చేస్తున్న నెహన్యాహు ప్రభుత్వానికి మోదీ నిస్సిగ్గుగా మద్దతు ఇచ్చారు“ అని కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్ శర్మ ఎక్స్ వేదికగా విమర్శించారు.

బీజేపీ కౌంటర్ ఎటాక్

కాంగ్రెస్ విమర్శలపై బీజేపీ ప్రతిదాడికి దిగింది. దేశానికి, ప్రధాని మోదీకి ఏదైనా మంచి జరిగినప్పుడు కాంగ్రెస్ దానిని ‘చెడు వార్త‘గా భావిస్తుందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విమర్శించారు. “ఇజ్రాయెల్ పార్లమెంట్ లో ప్రధాని మోదీకి లభించిన గౌరవం దేశానికే గర్వకారణం. అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా మోదీ, మోదీ అని నినదించారు. అది 140 కోట్ల భారతీయుల పట్ల ఇజ్రాయెల్ ప్రజలకు ఉన్న ప్రేమకు నిదర్శనం“ అని ఆయన పేర్కొన్నారు.

“భారత్ –ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాల బలోపేతానికి మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఆయనకు స్పీకర్ ఆఫ్ ది కెన్సెట్ మెడల్ లభించింది. కానీ అధికారం (ప్రధాని పీఠం) దక్కలేదనే బాధలో కాంగ్రెస్ ఉంది. రాహుల్ బాబాకు వయస్సు మళ్లుతోంది. కానీ ఆయనకు ప్రధాని పీఠం దక్కదు.“

– సంబిత్ పాత్ర, బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి

నెహ్రూపై తీవ్ర ఆరోపణలు ఎప్ స్టీన్ ఫైల్స్ ప్రభావంతో మోదీ రాజీపడ్డారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించడంపై సంబిత్ పాత్ర తీవ్రంగా స్పందించారు. ఆయన జవహర్ లాల్ నెహ్రూపై సంచలన ఆరోపణలు చేశారు. నెహ్రూ హయాంలో భారత్ మ్యాప్ ను శాశ్వతంగా మారుస్తూ చైనా, పాకిస్థాన్ లకు కీలక భూభాగాలను అప్పగించారని ఆరోపించారు. చైనాకు కోపం వస్తుందనే భయంతో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వాన్ని తిరస్కరించారని అన్నారు. ‘చైనా, పాకిస్థాన్ లు జవహర్ లాల్ నెహ్రూకు ఏమైనా లంచం ఇచ్చాయా భద్రతా మండలి సీటును ఆయన ఎందుకు దులుకున్నారు? అనేది కాంగ్రెస్ చెప్పాలి. నెహ్రూను ‘చాచా కాంప్రమైజ్డ్‘ అని పిలవాలి‘ అని సంబిత్ పాత్ర వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో 45 మంది ఐఏఎస్ ల బదిలీ

ఆయన జీఏడీ ముఖ్యకార్యదర్శిగా వ్యవహరిస్తూనే, బీసీ సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలను కూడా చూసుకోనున్నారు. సీనియర్ అధికారుల బాధ్యతల్లోనూ ప్రభుత్వం పలు మార్పులు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్‌ను, రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించింది. ఆర్థిక మరియు ప్రణాళికా విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బాధ్యతలు చేపట్టనుండగా, దేవాలయాల పర్యవేక్షణ బాధ్యతను ఎం. హనుమంతరావుకు (దేవదాయ శాఖ కమిషనర్) అప్పగించారు. ప్రజల సమస్యల పరిష్కార వేదిక ‘ప్రజావాణి‘ రాష్ట్ర నోడల్ అధికారిగా డి. దివ్యను నియమించడం గమనార్హం. కేవలం సచివాలయ స్థాయిలోనే కాకుండా జిల్లాల పాలనలోనూ ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. పలు జిల్లాల కలెక్టర్లను మారుస్తూ తీసుకున్న నిర్ణయంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కొత్త కలెక్టర్‌గా అనురాగ్ జయంతి నియమితులయ్యారు. ఈ భారీ బదిలీల ద్వారా పాలనలో కొత్త ఉత్తేజం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

## శిక్షణ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అభ్యర్థుల వెలిడిక్టరీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: నియామకాలకు సంబంధించి సుదీర్ఘ కాలంగా సాగుతున్న కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఎంపికైన అభ్యర్థుల భవితవ్యంపై అనిశ్చితి తొలగిపోయిన విషయం తెలిసిందే. గతంలో గ్రూప్ –1 నియామకాలపై హైకోర్టు వెలువరించిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయపోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన 563 మంది గ్రూప్ –1 అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి గ్రూప్ –1 అధికారులైన మీరంతా రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) 2024 ఫిబ్రవరిలో గ్రూప్ –1లో 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ను జారీ చేసింది. 2024 అక్టోబరు 21వ తేదీ నుంచి 27 వరకు ప్రధాన పరీక్షలు(మెయిన్స్) జరిగాయి. మార్చి 30న ప్రధాన పరీక్షలో అన్ని పేపర్లకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను టీజీపీఎస్సీ ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లీష్ తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది. గ్రూప్–1, 2 ట్రైనీ అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.

## చిన్నారుల భద్రత కోసం పటిష్ట చర్యలు
## డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

### లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా చర్యలు..

చిన్నారులపై లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో జీరో పెండెన్సీ – 60 రోజుల్లో ఛార్జ్‌షీట్లు, స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతం పెంచుతున్నామని తెలిపారు. తరచూ లైంగిక నేరాలకు పాల్పడే వారిపై సెక్సువల్ ఆఫెండర్స్ షీట్స్ (రూూ) నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతాల్లో పటిష్టమైన రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో ‘గుడ్ టచ్ – బ్యాడ్ టచ్‘లపై అవగాహన కార్యక్రమాలు... చిన్నారుల తల్లులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. బాధితులకు కౌన్సిలింగ్, పునరావాస సహాయం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ.. వేల కోట్లతో పార్కులా

ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం బడుగు జీవుల ఉసురు పోసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని, మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని నిలదీశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న సర్కారు... వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మించాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. “బడా బాబులు వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటున్న పాలకులు, సామాన్యుడిపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద 120 ఎకరాల భూమి అన్యాక్రాంతమైనా పట్టించుకునే నాథుడే లేడు“ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ గాంధీ పార్కు కట్టాలనుకుంటే, కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన భూముల్లో నిర్మించుకోవాలి కానీ, పేదల ఇళ్లను పడగొట్టి కాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఈ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని, ఇక్కడి ‘దుర్మార్గాలను‘ తక్షణమే అరికట్టాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల పొట్టకొట్టి చేస్తున్న ఈ అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే ప్రత్యామ్నాయం చూపాలని, లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## గోదావరి పుష్కరాలపై
## ఏపీ క్యాబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు..



ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు కందుల దుర్గేశ్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐదు అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. గత భేటీలోని అంశాలు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల సలహాలు, సూచనలు తదితర అంశాలపై చర్చించింది. మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని క్యాబినెట్ సబ్ కమిటీ భావించింది. 8 నుంచి 10 కోట్ల మంది ఈ పుష్కరాలకు వస్తారని క్యాబినెట్ సబ్ కమిటీ అంచనా వేస్తోంది. 2027 జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరిగే గోదావరి పుష్కరాలను 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. 4516 మీటర్ల మేర 373 ఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలకు అంచనా వేసింది. గతంలో ఉన్న 234 ఘాట్ల సంఖ్య పెంపునకు చర్యలు చేపట్టింది. పుష్కరాల ప్రధాన రోజుల్లో(తొలి, వీకెండ్, అమావాస్య) దాదాపు కోటి మంది వస్తారని అంచనా వేసింది. పవిత్ర స్నానానికి 2.25 కోట్ల మంది వస్తారని అంచనా వేసింది. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ ప్రక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ధరలకే టెంట్ సిటీలు, హోమ్ స్టేలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌తో క్యాబినెట్ సభ కమిటీ చర్చించింది. ఈస్ట్ గోదావరిలో 102 ఘాట్లు, వెస్ట్ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు.. మొత్తంగా 369 ఘాట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీలో మొదటి గోదావరి పుష్కర ఘాట్ పోలవరం జిల్లాలో గుండాల, చివరి ఘాట్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలో గోవలంక ఘాట్, వెస్ట్ గోదావరిలో నర్సాపురం ఘాట్ అని కమిటీ వెల్లడించింది. భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకుంది. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను నియమించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.

# జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది

మొదటి పేజి తరువాయి



అమరావతి : శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్) అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు తమను ప్రశ్నించడం ఏంటని కూటమి ప్రభుత్వ మంత్రులు వైసీపీ సభ్యులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగేళ్ల పాటు ఆగిపోయిన పనులకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రభుత్వంపై బురద చల్లడమేంటని నిలదీశారు. ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. “రాయలసీమ లిఫ్ట్ పనులు 2020లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలతో ఆగిపోయాయి. ఈ విషయాన్ని నాటి తెలంగాణ మంత్రి హరీశ్ రావు స్వయంగా ప్రకటించారు. అలాంటప్పుడు, నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏం చేసింది? కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది మీ అసమర్థత కాదా?“ అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్ రెడ్డి ఓ రాయలసీమ ద్రోహి అని వారు అభివర్ణించారు. తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. “రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైసీపీ ప్రభుత్వం సీమకు 1 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. కానీ, మేం హంద్రీనీవా పనులు పూర్తి చేసి 190 రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని తరలించాం. ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుల్లో 366 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. ఇది మా నాయకుడు చంద్రబాబు సమర్థతకు నిదర్శనం“ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందని, తాజా బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు. వైసీపీ ప్రభుత్వం జీఓ 365 తెచ్చి 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసిందని, గోరుకల్లు, గాలేరు–నగరి వంటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించిందని మంత్రులు ఆరోపించారు. “మీ దరిద్రపు పాలనలో, మీ అసమర్థ నాయకుడి చేతకానితనం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోయింది. ఆ నిజాన్ని కప్పిపుచ్చి ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తుంటే, వైసీపీ నేతలు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు“ అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో నిలిచిపోయిన పనులకు మమ్మల్ని బాధ్యులను చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని వారు హితవు పలికారు.

# పోలవరం–నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ విషయంపై రైతులను చైతన్యవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తన లక్ష్యమని, దీనికోసం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై త్వరలోనే ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడించారు.

### ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే

రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనివేనని చంద్రబాబు స్పష్టం చేశారు. 2014–19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వచ్చాయని, తాము పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలు రాయలసీమకు తరలించామని వివరించారు. అందుకే ఆ ప్రాంతం నేడు రతనాల సీమగా మారుతోందన్నారు.

### వెలిగొండపై గత పాలకుల క్రెడిట్ చోరీ

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఆ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.2500 కోట్లు అవసరమని, ఇప్పటికే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.456 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కుప్పం కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి దయాఫ్రాం వాల్‌ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టును మళ్లీ పరుగులు పెట్టించి పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామన్నారు.

### ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు

ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాలు 793 టీఎంసీల నీటితో కళకళలాడుతున్నాయని సీఎం తెలిపారు. జల సంరక్షణ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు సగటున 6 మీటర్లు పెరిగాయని,



దీనివల్ల రూ.91 కోట్ల విద్యుత్ ఆదా అయిందని వివరించారు. తాను చేయని తప్పుకు 53 రోజులు జైల్లో పెట్టారని, అయినా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరివ్వాలన్న సంకల్పంతో పనిచేస్తున్నానని అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, కొందరు కేవలం రాజకీయం కోసమే నీటి సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు, పరిశ్రమలకు నీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళతామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# ఎప్ స్టీన్ ఫైల్స్ తో అమెరికా ఒత్తిడి- ట్రేడ్ డీల్ వల్ల మన రైతులే బలి

మొదటి పేజి తరువాయి

పునాది వేసే వ్యక్తికి గౌరవం, రక్షణ ఉండాలి. మనం రోజూ ఆహారం తింటాం కానీ అది మన ముందుకు తీసుకొచ్చే రైతును గుర్తు చేసుకోము. ఇక అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఆ పునాది తవ్వినట్టే ఉంది. తక్కువ స్థాయిలో యాంత్రీకరణ కలిగిన చిన్న స్థాయి రైతులు మనవాళ్లు. అమెరికా రైతులకు విస్తారమైన భూములు, అధిక యాంత్రీకరణ ఉంది. ఇలాంటి పరిస్థితిలో అమెరికా కంపెనీలకు భారత మార్కెట్లను తెరవడం నేరపూరిత చర్య అవుతుంది‘ అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

గతంలో ఏ ప్రధాని అలా చేయలేదు : రాహుల్

గతంలో ప్రధానమంత్రులు ఎవరూ కూడా అమెరికా రైతులకు భారత్ లో సోయాబీన్స్, కూరగాయలు, పండ్లు వంటి ఉత్పత్తులను అమ్మడానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది భారత వ్యవసాయ పునాది నాశనం చేస్తుందని ఆరోపించారు. హరిత, శ్వేత విప్లవాలు రైతుల కోసం జరిగాయని తెలిపారు. వ్యవసాయంపై భిన్నాభిప్రాయాల కారణంగా భారత్ –అమెరికా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అమెరికా



కంపెనీలకు తెరవాలని భారత ప్రభుత్వం మొదట ఒప్పుకోలేదని,చర్చలు కూడా ముందుకు సాగలేదని అన్నారు. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు ప్రధానిపై ఒత్తిడి తెచ్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

ఫైల్స్, అదానీ ప్రస్తావన వల్లే‘

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చిక్కుల్లో పడేసిన రెండు అంశాలను లేవనెత్తాలని ప్రయత్నించడం వల్లే రాష్ట్రపతి ప్రసంగం తర్వాత పార్లమెంట్ లో మాట్లాడటానికి తనను అనుమతించలేదని రాహుల్ గాంధీ తెలిపారు. ‘3.5 మిలియన్ ఎప్ స్టీన్ ఫైల్స్ ఇంకా బయటకు ఇంకా రాలేదు. అవి అమెరికా ప్రభుత్వ వద్ద రహస్యంగా ఉన్నాయని, అందులో భారత ప్రధానిపై సమాచారం ఉందని ఆరోపణలు ఉన్నాయి. రెండో అంశం అమెరికాలో అదానీ కేసు. అమెరికాలో అదానీ గ్రూప్‌పై కేసు నమోదైందని, అది ప్రధానితో సంబంధముంది. అదానీ సాధారణ కంపెనీ కాదు. ఇది బీజేపీ, ప్రధానమంత్రి ఆర్థిక మౌలిక సదుపాయాలు. అందుకే బీజేపీ ఆర్థిక వ్యవస్థను రక్షించుకునేందుకు ప్రధానమంత్రి భారత రైతులను బలి చేస్తున్నారు. భారత్, కేరళ రైతులను బలి ఇవ్వడాన్ని కాంగ్రెస్ అనుమతించదు‘అని రాహుల్ గాంధీ అన్నారు.

కేరళపై ప్రత్యేక దృష్టి

కేరళలో ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నామని రాహుల్ తెలిపారు. భవిష్యత్తులో ఏర్పడే యూడీఎఫ్ ప్రభుత్వం రైతులు, కార్మికులే తమ పునాదిగా గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు సేవాదాతగా ఉండాలని అన్నారు. కనీస మద్దతు ధరలు, కోల్డ్ చెయిన్, నిల్వ సదుపాయాలు కల్పించాలని చెప్పారు. కష్టకాలంలో రక్షణ అవసరమని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో మనుషులువన్యప్రాణుల ఘర్షణ సమస్యను ప్రత్యక్షంగా చూసినట్లు తెలిపారు. దాన్ని సంక్లిష్ట సమస్యగా పేర్కొంటూ, పరిష్కారం సాధ్యమేనని చెప్పారు.

## దక్షిణాదిపై జనసేన గురి: ‘మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్‘
# లక్ష్యంగా నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సభ్యత్వ సమరభేరి

మొదటి పేజి తరువాయి



సంస్థాగతంగా పార్టీని పటిష్ఠం చేయడమే లక్ష్యంగా, ‘మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్‘ అనే శక్తిమంతమైన నినాదంతో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదుకు నేడు జనసేన శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పిఠాపురం నియోజకవర్గానికే పరిమితమైన ఈ కార్యక్రమం, నేటి నుంచి విస్తృత రూపం దాల్చనుంది. కేవలం ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు మహారాష్ట్రలోనూ తన ఉనికిని చాటుకోవాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి భారీ స్థాయిలో సభ్యులను చేర్చుకోవడం ద్వారా కేడర్ బలాన్ని ప్రదర్శించాలని అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈసారి క్రియాశీలక సభ్యత్వ రుసుమును రూ. 500 నుండి రూ. 400కు తగ్గించి సామాన్యులకు మరింత చేరువయ్యే ప్రయత్నాన్ని జనసేన చేస్తోంది. కేవలం సభ్యత్వాలు తీసుకోవడమే కాకుండా, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ భారీ ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రకటించింది. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షల రూపాయలు, గాయపడితే రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. వసూలైన సభ్యత్వ రుసుమును పూర్తిగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగించడం ద్వారా కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తోంది. పార్టీ నిర్మాణంలో క్రమశిక్షణను పెంచేందుకు సభ్యత్వాన్ని ఈసారి మూడు విభిన్న వర్గాలుగా విభజించారు. ఉద్యమి, సాధక్, ప్రదాత అనే పేర్లతో కార్యకర్తల పనితీరు, నిబద్ధత ఆధారంగా ఈ వర్గీకరణ సాగనుంది. ఇప్పటికే గత రెండు విడతల్లో విజయవంతంగా 13 లక్షల మందికి పైగా సభ్యులను నమోదు చేసుకున్న జనసేన, ఈ మూడో విడత ద్వారా రికార్డు స్థాయి సంఖ్యను చేరుకోవాలని భావిస్తోంది. సిద్ధాంతాల ప్రచారం, గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతమే ధ్యేయంగా సాగుతున్న ఈ సభ్యత్వ డ్రైవ్‌ను పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# గ్లోబల్ వాచ్ : ఇరాన్ యుద్ధం.. ఎవరికి లాభం!

ఇరాన్‌పై యుద్ధ ఘంటికలు మోగనున్నాయి. గురువారం (ఫిబ్రవరి 26న) జెనీవాలో జరిగే మూడో రౌండ్ బహుశా చివరి దశ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులకు తెగబడే అవకాశం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇరాన్‌లో ప్రజల ఆకాంక్షలకు అక్కడి ప్రభుత్వం అనుగుణంగా పనిచేయడం లేదని నియంతృత్వం పెరిగిందని.. అందుకే రంగంలోకి దిగామని అమెరికా చెప్తున్నది. రష్యా, చైనాలు మాత్రం ఇరాన్ అంతర్గత విషయంలో జోక్యం చేసుకోవడం సరైంది కాదని.. అమెరికా తీరును అడ్డుకుంటామని ప్రకటించాయి. ఇరాన్ మాత్రం హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని హెచ్చరించింది. ఒకవేళ యుద్ధం వస్తే, ప్రపంచ చమురు సరఫరాను అడ్డుకోవడం ద్వారా అమెరికాను వెనక్కి నెట్టవచ్చని ఆ దేశ సైన్యం ప్లాన్. ఇలా ఎవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. మరి తెర వెనుక జరిగే అసలు నిజాలు ఏంటి?

స్వప్రయోజనాలే కారణం..

‘డబ్బులు ఎవరికీ ఊరికే రావు’ అన్న కొటేషన్ తెలుగు రాష్ట్రాల్లో ఎంత పాపులరో అందరికీ తెలుసు. ఇదే విషయం ఇరాన్ విషయంలోనూ జరుగుతున్నది. అమెరికాకు డబ్బులు రావాలి. ఆ దేశంలో ఐటీ సేవలు మినహా మరే వస్తువు ఉత్పత్తి కాదు.. వెనిజులాలోని చమురు మాత్రం అమెరికాలో కాసులు కురిపించేందుకు సిద్ధంగా ఉన్నది. కానీ మార్కెట్ అంతా అరబ్ దేశాలవైపే సుముఖంగా ఉన్నది. మరి ప్రపంచదేశాలకు వెనిజులా చమురు అంటగట్టాలంటే ఏం చేయాలి? ఇక్కడే అగ్రరాజ్యాల కుటిలనీతి చాపకిందనీరులా వ్యాపిస్తుంది. అరబ్ దేశాలనుంచి వస్తున్న చమురుకు అడ్డుకట్ట వేస్తే.. ప్రస్తుతం 92 డాలర్లు ఉన్న బ్యారెల్ చమురు ధర 200 డాలర్లకు చేరుతుంది. ప్రపంచదేశాలకు చమురు ఊపిరితో సమానం.. చమురు ధరలు పెరిగితే దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలుతాయి. ఇప్పటివరకు అమెరికా చేతిలో చమురు లేదు కాబట్టి రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నా.. ఏమిచేయలేకపోయింది. కానీ చేతిలో వెనిజులా ఉన్నాక మెజారిటీ దేశాలు రష్యాకన్నా వెనిజులా చమురుకే ప్రాధాన్యం ఇస్తాయి. ఈ కోణంనుంచి ఆలోచిస్తే ఇరాన్‌పై యుద్ధం అమెరికాకు బిలియన్ల డాలర్లను కురిపించనున్నది. మరి రష్యా కేవలం స్నేహం కోసమే ఇరాన్‌ను కాపాడాలని అనుకుంటుందా? అంటే లేదనే చెప్పాలి. ఈ యుద్ధాన్ని రష్యా కూడా తన వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకునేందుకు సిద్ధంగా ఉన్నది. నిజానికి ఇరాన్ నుంచి వచ్చే చమురును 90శాతం చైనా కొనుగోలు చేస్తున్నది. అమెరికా దాడితో ఆ లింక్ కట్ అయితే, రష్యాకు అత్యంత లాభదాయకం. చైనాకు వేరే ప్రత్యామ్నాయం లేకపోవడంతో రష్యా ఆయిల్ పైనే ఆధారపడాల్సి వస్తుంది. ఇది రష్యాకు కూడా వ్యూహాత్మక లాభమే. అందుకే ఇరాన్‌పై అమెరికా దాడి చేయడాన్ని పైకి ఖండిస్తున్నా.. లోలోన ఎప్పుడు దాడి జరుగుతుందా? అని వేచి చూస్తున్నది.

అరబ్ దేశాల మాటేమిటి?

బాంబు దాడి జరిగిన మరుక్షణం హర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేస్తుంది. కానీ, అరబ్ దేశాల్లోని చమురు అంతా ఈ మార్గం గుండానే ప్రపంచానికి సరఫరా అవుతుంది. కాబట్టి ఆ దేశాలకు ఇది పెద్ద దెబ్బ. కానీ, సౌదీ అరేబియా, యూఏఈ దేశాలకు మినహాయింపు. ఎందుకంటే ఈ రెండు దేశాలు ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ అభివృద్ధి చేసుకున్నాయి. సౌదీ ఒక్కటే 50 లక్షల బ్యారెళ్లను తరలించే అవకాశం ఉండగా.. యూఏఈనుంచి 17లక్షల బ్యారెళ్ల చమురును తరలించవచ్చు. అయితే, యూరప్‌కు చమురుతోపాటు సహజవాయువు అవసరం ఎక్కువ. అమెరికాతోపాటు ఇజ్రాయెల్ సహజవాయువు ఆ అవసరాలను తీర్చే స్థితిలో ఉన్నాయి. ఇక్కడో ఆసక్తికరమైన విషయం ఉన్నది. వెనిజులాలో చమురును వెలికితీస్తున్న సంస్థ చెవ్రాన్, అదే సంస్థ ఇజ్రాయెల్‌లోనూ పనిచేస్తున్నది. ఈ సంస్థ ఎంత శక్తిమంతమైనదంటే ఇందులో బోర్డు సభ్యులుగా పనిచేసినవాళ్లు చాలామంది అమెరికా ప్రభుత్వాల్లో కీలకమైన స్థానాల్లో ఉంటారు. ఉదాహరణకు కండోలిజా రైస్ ఆమెకూడా ఈ కంపెనీలో బోర్డు సభ్యురాలిగా పనిచేయడం గమనార్హం.

భారత్ పరిస్థితి ఏంటి?

రష్యానుంచి ఆయిల్ తగ్గించిన నేపథ్యంలో భారత్ అరబ్ దేశాలపైనే ఎక్కువగా ఆధారపడుతున్నది. రోజుకు దాదాపు 30లక్షల బ్యారెళ్ల చమురు హర్ముజ్ కెనాల్ నుంచే వస్తున్నది. ఇరాన్‌లో జరుగుతున్న పరిణామాలను ముందుగానే గమనించిన భారత్.. వెనిజులాలోని ఆయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. మొదటి కన్‌సైన్‌మెంట్ బుధవారమే అంటే (ఫిబ్రవరి 25న) 20 లక్షల బ్యారెళ్ల ఆయిల్‌తో నిండిన నౌకలు ఇండియాకు రవాణా బయలుదేరాయి.

జెనీవాలో ఈ అంశాలపైనే చర్చ

జెనీవాలో గురువారం (ఫిబ్రవరి 26న) జరుగబోయే అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య ఈ క్రింది అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 60% నుండి ఒక నిర్ణీత స్థాయికి (20% లేదా అంతకంటే తక్కువ) తగ్గించాలి.

# కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్



**విజేత,రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23- 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ ఆదేశాల మేరకు, రోడ్డు



**విజేత కృష్ణ :** ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ పోలీసులు చేపట్టిన 'అరైవ్ అలీవ్ ' 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మక్తల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో మక్తల్ ప్రాంతానికి చెందిన సుమారు 80 మంది ఆటో, టాక్సీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. డ్రైవర్లకు చూపు సమస్యలు ఉన్నాయా లేదా అనే అంశంపై వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. కంటి చూపు సరిగా లేకపోతే రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని కావున డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి పరీక్షలను నిరంతరం చేయించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ పరిమితులను పాటించాలని, సీటు బెల్ట్ మరియు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి డాక్టర్ శంకర్, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ప్రజా బాట..



**విజేత/పరకాల :** క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో సర్పంచ్ ఎడ్ల స్వరూప సుధాకర్ నైతృత్వంలో ర్యాలీ నిర్వహించి విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ విద్యుత్ వినియోగంపై బాధ్యతతో వ్యవహరించాలని, విద్యుత్తును సక్రమంగా వినియోగిస్తూ బిల్లులను పెండింగ్లో ఉంచకుండా సకాలంలో చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ దేవేందర్ నాయక్, సబ్ ఇంజనీర్ చొక్కారావు, ఉప సర్పంచ్ నాగలగాని లక్ష్మణరావు, ఏఎల్ఎం సాగర్, స్పాట్ బిల్లర్ చిరంజీవి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో గురువారం హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ప్రతిభ చూపిన ఐదుగురు విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదగా విద్యార్థులకు డిక్షనరీలను లను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేస్తున్నటువంటి విద్యాపరమైన సేవా కార్యక్రమాలను అభినందించారు.

# సిద్దిపేట పురపాలక సంఘం 2026-27 సంవత్సరంకు మొత్తం బడ్జెట్: 181.99 కోట్లు





**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** గురువారం సిద్దిపేట పురపాలక సంఘం లో జరిగిన బడ్జెట్ సమావేశాలకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు మరియు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్రావ్ బడ్జెట్ ప్రసంగము చేయగా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆమోదించడం జరిగింది.

**2026-2027 బడ్జెట్ వివరాలు:**

2026-2027 సంవత్సరానికి సంబందించిన 181.99 కోట్ల అంచనాల బడ్జెట్ ను మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు సమావేశ మందిరంలో ప్రవేశపెట్టగా పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలియజేసారు. మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు కాగా 2026 -27 ఆర్థిక సంవత్సరానికి చేయబోయు అంచనాల వ్యయం 181 కోట్ల 93 లక్షలు. మిగులు వ్యయం 6.10 లక్షలు. మొత్తము సాధారణ ఆదాయం 52.96 కోట్లుగా కేటాయించారు. మొత్తము సాధారణ వ్యయం 52. 93 కోట్లుగా కేటాయించారు. సాధారణ వ్యయములో 1/3 వంతు వెనుకబడిన మురికివాడల, విలీన గ్రామాలు మొదలగు మౌళిక వసతుల అభివృద్ధికి 2.73 కోట్లు కేటయించారు. మొత్తము సాధారణ బడ్జెట్ లో 10 శాతం హరిత బడ్జెట్ కు 5.29 కోట్లు కేటయించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.**

సిద్దిపేట మున్సిపాలిటీ 2026-27 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ప్రతిపాదించడం జరిగింది. దీనికి సంబంధించి సాధారణ ఆదాయం ఇతరత్ర మార్గాల ద్వారా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలను బడ్జెట్ లో సంపూర్ణంగా వివరించడం జరిగింది. మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు నిర్ణయించడం జరిగిందని దీని ఆమోద నిమిత్తం ప్రభుత్వనికి ప్రతిపాదనలు అందించనున్నట్లు తెలిపారు. వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిశీదకు సిద్దిపేట మున్సిపల్ ఛైర్పర్సన్, పాలకవర్గం సభ్యులకు మరియు అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకాకపోతే తదుపరి ఇన్స్టాల్మెంట్ కి అర్హులు కారు

### లబ్దిదారులు అందరు పిఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.


### ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారి విద్యాధరి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఇబ్రహీంపట్నం మండలంలో 20,418 రైతులకు ఉంటే 8427 మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ అయినవి (41 శాతం). ప్రధాన మంత్రి కిసాన్ లబ్ధి దారులు 6506 మంది రైతులుండగా 3529 మంది రైతులు మాత్రమే నిన్నటి వరకు రిజిస్టరూ చేసుకున్నారని ఇది 55 శాతం ఉన్నది అని ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారి విద్యాధరి తెలిపారు. గురువారం కొంగరకలాన్ లోని ఫార్మర్ రిజిస్ట్రేషన్ క్యాంపును సందర్శించి, తమ తోటి రైతులకు కూడా రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా రైతులను కోరాడమైనది. పి.ఎం కిసాన్ లబ్దిదారులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకాకపోతే తదుపరి ఇన్స్టాల్మెంట్ కి అర్హులు కారు కాబట్టి, పి.ఎం కిసాన్ లబ్దిదారులు అందరు, ఎవరైనా వృద్ధులు వికలాంగులు అయినా కుటుంబ సభ్యుల సహకారంతో దగ్గర లోని మీసేవ కేంద్రం వద్ద 28 ఫిబ్రవరి 2026 లోపు రిజిస్ట్రేషన్ చేయించి ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు భూమి పాస్ బుక్, ఆధార్, ఆధార్ ఓటీపీ వచ్చే ఫోన్ తీసుకొని రావాలి. రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలని సూచించడమైనది.

# మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధికి కలెక్టర్ రాహుల్ రాజ్ కృషి

### రెండు ఏండ్లలో పరిపాలనలో వినూత్న మార్పులు -- ప్రజల ప్రశంసలు





**విజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధికి గత రెండు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విశేష కృషి చేశారు. సమర్థవంతమైన పాలనతో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజల ప్రశంసలు అందుకున్నారు.పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టారు. రోజు 24 గంటలపాటు విధుల్లో నిమగ్నమై 2025 సంవత్సరంలో సుమారు 300 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.

**విద్యారంగంలో పురోగతి**

జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 93 నుంచి 97 శాతానికి పెరిగేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను ప్రోత్సహించి, గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేశారు. కలెక్టర్ స్వయంగా పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మమేకమై పాఠాలు బోధించడం విశేషం. సైన్స్, గణిత విషయాల్లో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంపై దృష్టి పెట్టి సృజనాత్మకతను వెలికితీశారు.

**వైద్య రంగంలో సంస్కరణలు**

జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టారు. వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు.

**రోడ్డు ప్రమాదాల నియంత్రణ**

అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. 2024లో 350గా నమోదైన మరణాలను 2025లో 287కు తగ్గించడంలో కీలక పాత్ర పోషించారు.

**పరిపాలనలో వినూత్న కార్యక్రమాలు**

ప్లాస్టిక్ నిషేధం, పేపర్ లెస్ ఆఫీస్ వంటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భూ భారతి దరఖాస్తుల్లో దాదాపు 10,000 కేసులను శాశ్వతంగా పరిష్కరించారు. కార్యాలయంలో పెండింగ్లో ఉన్న సుమారు 2,500 ఫైళ్లను క్లియర్ చేసి పరిపాలనలో వేగం తీసుకువచ్చారు.

**ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం**

విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధతో పాటు పేద ప్రజల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నారు. కవిత్వం, పాటల ద్వారా సైతం ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు.జిల్లా అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తూ ఆన్ డ్యూటీ రోజు 24 గంటలపాటు కలెక్టర్గా రాహుల్ రాజ్ తనదైన ముద్ర వేశారు. ప్రసిద్ధపుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల జాతరను ప్రశాంతంగా పూర్తిస్థాయిలో విజయవంతం చేశారు.

# 108 కలశాలతో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

### గోటి తలంబ్రాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు

### రామకోటి రామరాజు ఆధ్వర్యంలో రాములోరి తలంబ్రాలు సిద్ధం

### రామయ్య కళ్యానానికి తలంబ్రాలు వెళ్లడం అదృష్టమన్నా భక్తులు

### రామకోటి రామరాజు సేవకు ఘన సన్మానం





**విజేత గజ్వేల్ :** భద్రాచల రాములోరి కళ్యానానికి 108 కలశాలతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కొండపాకలోని మార్కండేయ దేవాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపల అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు 108 కలశాలలో నింపి రామ నామ స్మరణ చేసుకుంటూ గ్రామ పురవీధుల గుండా కాషాయ జెండాలు కలశాలతో భారీ ర్యాలీతో రామాలయం రుద్రేశ్వారాలయం చేరుకొని అక్కడి నుండి మార్కండేయ దేవాలయానికి చేరుకొని వడ్లను ఓలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామకోటి రామరాజు భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు అందిస్తూన్నానని రామకోటి రామరాజు తెలిపారు. అనంతరం భక్తులు తమ ఆనందాన్ని వ్యక్త పర్చారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని మొదటిసారిగా మా గ్రామానికి అవకాశం రావడం అనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం మా గ్రామం నుండి భద్రాచల రాముని కళ్యానానికి అందిస్తామన్నారు. ఇంతటి అదృష్టాన్ని కలగజేసిన రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు మంతెన నాగరాజు,ఆనంద్,భరత్ కుమార్, యాదగిరి,చంద్రమౌళి,వెంకటేశం, రఘు,నవీన్ గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనల పాటించుటతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్: సీపీ గౌష్ ఆలం





**విజేత, కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ సిపి మాట్లాడుతూ గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది మృతి: ఆందోళన వ్యక్తం చేసిన సీపీ. రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం సింగపూర్ కిట్స్ కళాశాల నందు ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'అరైవ్-అలైవ్' అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ ప్రసంగిస్తూ కీలక అంశాలను వెల్లడించారు.

**ప్రధానాంశాలు:**

ప్రాణనష్టానికి అతివేగం, నిర్లక్ష్యం మరియు మానవ తప్పిదాలే కారణం: గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ అన్నారు. ఇందులో ఎక్కువ శాతం ప్రమాదాలు సీట్ బెల్టు ధరించక పోవడం, హెల్మెట్ లేకపోవడం, అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడపడం వంటి మానవ తప్పిదాల వల్లే జరిగాయని తెలిపారు. 85 శాతం బాధితులు పురుషులే: ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులు ఉండటం గమనార్హమని, అందులోనూ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా: కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల మరియు చొప్పదండి వెళ్లే ప్రధాన రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న బ్లాక్ స్పాట్లను, గుర్తించామని సీపీ తెలిపారు. అక్కడ ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా హుజురాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో లింగాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున రెండు రోడ్ సేఫ్టీ సైన్ బోర్డు ఏర్పాటు చేసారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవరచుకోవాలి: రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన అరైవ్ అలైవ్, కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని..పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు. అంతేకాకుండా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరితో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులకు సహకరించి, వారితో పాటు ఎన్నికల విధులు నిర్వహించినందుకుగాను ఎన్ సిసి క్యాడెట్లకు ప్రశంసా పత్రాలను సీపీ చేతుల మీదుగా అందించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి రోడ్డు ట్రాన్స్పోర్ట్ శాఖ సమన్వయంతో పోలీసుల తరుపున లైసెన్స్ దరఖాస్తు చేయించామని వారికి లెర్నింగ్ లైసెన్స్ కూడా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వేణు , హుజురాబాద్ ఏసీపీ మాధవి , హుజురాబాద్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, వెంకట్, లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. శంకర్ , ఎస్సైలు శేఖర్ రెడ్డి, స్వాతి కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి వెలుగుమట్ల బాధితుల పరామర్శ





**విజేత ఖమ్మం :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో గూడు కోల్పోయిన బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పరామర్శించారు.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో సుమారు 800 కుటుంబాలకు చెందిన బడుగు వర్గాల వారు కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం గడుపుతున్నారు.అధికార పక్షానికి చెందిన ప్రముఖుల ప్రోద్భలంతో పోలీసుల సమక్షంలో మంగళవారం ఉదయం పేదల గుడిసెలు నేలమట్టం కావడం తెలిసిందే.ఈ దృష్ట్యా బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ గురువారం మధ్యాహ్నం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర ప్రముఖులతో కలిసి వెలుగుమట్లకు వచ్చి నేలమట్టమైన గుడిసెలను పరిశీలించారు.కేటీఆర్ తదితర ప్రముఖులు బాధితులతో కలిసి నేలపై కూర్చుని తమ సంఘీభావం తెలిపారు.ఆ తర్వాత సీక్వెల్ సమీపాన అంబేద్కర్ భవనంలో నిర్వాసితుల శిబిరాన్ని కేటీఆర్ తదితర నాయకులు సందర్శించి బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని భరోసానిచ్చారు, విలేకరులతో మాట్లాడారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షుడు రేగా కాంతారావు,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ, చంద్రావతి, నాయకులు దిండిగాల రాజేందర్,ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి





### అభివృద్ధిలో అన్నిరంగాల్లో జిల్లాను ముందించేందుకు కృషి
### మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమాసింగ్

**విజేత,పాపన్నపేట :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లాను అభివృద్ధి అన్నిరంగాల్లో ముందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వెల్లడించారు. నూతన కలెక్టర్ ప్రతిమాసింగ్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య తదితర జిల్లా శాఖాధికారులు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని, అభివృద్ధిలో జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచేందుకు కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ, ఇంటర్ డిఐఓ ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. త్వరలో అన్ని శాఖల అధికారులతో వివిధ శాఖలపై సమీక్షలు నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మెంచు నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ ఓ భుజంగరావు, ఆర్డీఓ రమాదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి







### అభివృద్ధిలో అన్నిరంగాల్లో జిల్లాను ముందించేందుకు కృషి
### మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమాసింగ్

**విజేత,పాపన్నపేట :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లాను అభివృద్ధి అన్నిరంగాల్లో ముందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వెల్లడించారు. నూతన కలెక్టర్ ప్రతిమాసింగ్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య తదితర జిల్లా శాఖాధికారులు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని, అభివృద్ధిలో జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచేందుకు కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ, ఇంటర్ డిఐఓ ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. త్వరలో అన్ని శాఖల అధికారులతో వివిధ శాఖలపై సమీక్షలు నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మెంచు నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ ఓ భుజంగరావు, ఆర్డీఓ రమాదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఖమ్మంలో దాతల భూములపై డేగకన్ను

### బడా బాబుల విలాసాల కోసమే పేదల ఇళ్ల కూల్చివేతలు!
### రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.




**విజేత ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో పేదల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని, బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కనికరం లేకుండా నేలమట్టం చేస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. గురువారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు, రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను కాజేయాలని చూస్తున్న అధికార పక్ష నేతల కుట్రలను వారు తీవ్రంగా ఎండగట్టారు. దశాబ్దాల క్రితం దాతలు పేదల నివాసాల కోసం దానంగా ఇచ్చిన భూముల్లో చిన్నపాటి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న అమాయక ప్రజలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వెళ్లి పంచనామాలు చేసి, వారి నుంచి ఆధార్ కార్డులు లాక్కొని, కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వకుండానే రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు అనక రోడ్డున పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా అధికారుల్లో కనీస మానవత్వం లోపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ కమీషన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు. ఈ భూముల వెనుక ఉన్న చరిత్రను బీజేపీ నాయకులు మీడియాకు పూసగుచ్చినట్లు వివరించారు. 1954వ సంవత్సరంలో భూదాన ఉద్యమ స్ఫూర్తితో కల్వల రాజేశ్వరరావు అనే దాత పేదల నివాసాల కోసం సుమారు 62 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారని గుర్తుచేశారు. సర్వే నెంబర్లు 147, 148, 149 తదితర నెంబర్లలో ఉన్న ఈ భూములను అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం నుంచి మొదలుకొని, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు ఏ ఒక్కరూ పేదలకు పంచాలనే కనీస ఆలోచన చేయలేదని విమర్శించారు. దాతల ఆశయాలకు గండికొడుతూ, ఇప్పుడు ఆ భూములను ఆక్రమించి, పేదలను గెంటివేసి, బడా బాబుల విలాసాల కోసం ఖమ్మంలో 'జూబ్లీహిల్స్' తరహా కాలనీలను నిర్మించాలని మంత్రులు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి మంత్రులు మూడు ప్రభుత్వాలు మారినా పదవుల్లో ఉంటూ పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆ లోటును పూడ్చుకునేందుకే ఇలాంటి భూముల అమ్మకాలకు తెరలేపిందని బీజేపీ నేతలు ఆరోపించారు. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ పన్నెండు నెలల కాలానికి సుమారు రూ. 2,30,000 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ. 1,40,000 కోట్లు మాత్రమే ఖజానాకు చేరిందని లెక్కలతో సహా వివరించారు. సుమారు 90 వేల కోట్ల రూపాయల రెవెన్యూ లోటులో ఉన్న ప్రభుత్వం, ఆ ఖాళీని భర్తీ చేసుకునేందుకు దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను సైతం అమ్ముకునే నీచమైన స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. పక్కా ఇళ్లు కట్టుకుని కోట్లు గడిస్తున్న కబ్జాదారులను వదిలేసి, పేదవాడి పూరిగుడిసెపై ప్రతాపం చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు మైనార్టీలను, పేదలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ముస్లింలు, పేదల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసే నాయకులు, నేడు అదే ముస్లిం, మైనార్టీ పేదలకు చెందిన ఇళ్లను కనికరం లేకుండా కూల్చివేస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత వారిని వీధిన పడేయడం దారుణమన్నారు. పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. చివరగా, ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు బీజేపీ నేతలు సవాల్ విసిరారు. దమ్ముంటే, ఏ పాపం ఎరుగని పేదల ఇళ్లు కూల్చడం ఆపి, 1954 నాటి 'పహాణీ' (భూ రికార్డులు) ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆ 62 ఎకరాల భూములు ఎవరివి? ఎవరి కోసం ఇచ్చారో రికార్డులు బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. తక్షణమే ఈ కూల్చివేతలు ఆపి, నిరాశ్రయులైన పేదలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమం చేపడతామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మందడప సుబ్బారావు, నకిరికంటి వీరభద్రం, వీరవెల్లి రాజేష్,రవి రాథోడ్, రవి గౌడ్, శాసనాల సాయిరాం, మందా సరస్వతి, రుద్రగని మాధవ్, పిల్లల మరి వెంకట్, పాలెపు రాము, నలమాస్ శ్రీనివాస్, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రబ్బి జాతీయ పోటీల్లో టీజీ మైనారిటీ గురుకుల పాఠశాల ఖమ్మం గర్ల్స్ -1ప్రభంజనం




**విజేత ఖమ్మం :-** జాతీయస్థాయి రబ్బి పోటీల్లో రఘునాథపాలెం మండలం కి చెందిన తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ఖమ్మం బాలిక -1 పాఠశాల విద్యార్థినుల అద్భుత ప్రతిభను కనబరిచిన రాష్ట్ర జిల్లాస్థాయిలో ఖ్యాతిని సొంతం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శైలజ హర్షం వ్యక్తం చేశారు రఘునాథపాలెం మండలం శారద ఇంజనీరింగ్ కాలేజ్ కళాశాలలో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ఖమ్మం గర్ల్స్-1 బాలికల పాఠశాల విద్యార్థిను జాతీయస్థాయి రబ్బి పోటీల్లో పాల్గొని విజయకేతనం ఎగరవేసి పాఠశాలకు తిరిగి వచ్చిన విద్యార్థులను బుధవారం ఉపాధ్యాయులు సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భాలలో ప్రధానోపాధ్యాయురాలు ఏం శైలజ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ కే లో ఇండియా ఉమెన్స్ రబ్బి లీగ్ పోటీలో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ఖమ్మం గర్ల్స్ -1 విద్యార్థినుల అండర్ 15 విభాగాలలో జాతీయస్థాయిలో మూడవ స్థానాన్ని సాధించి కాంస్య పథకాలను కైవసం చేసుకోవడానికి అత్యంత గర్వకారణం అన్నారు ప్రత్యేకంగా ఎండి ఆఫ్రిన్ 9వ తరగతి షేక్ సన 9వ తరగతి షేక్ సల్మా మెహతా 8 తరగతి, కే సాయి ప్రహర్షిని 9వ తరగతిలో కాస్యం పథకాలు సాధించడం ప్రశంసనీయమని తెలిపారు అలాగే ఖమ్మం జిల్లా రబ్బి అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొత్తం 11 మంది ద్వితీయ స్థానాన్ని సాధించగా అందులో నలుగురు విద్యార్థులు తమ పాఠశాలకు చెందిన వారు ఉండటం పాఠశాలలకు మండలానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు గ్రామీణ ప్రాంత బాలికలు జాతీయస్థాయిలో రాణించడం ద్వారా క్రీడల్లోనూ తమ సత్తా నిరూపించారని భవిష్యత్తులో మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు విజేతలుగా నిలిచిన క్రీడాకారులు పాఠశాల తరపున శాలువాలతో సత్కరించి వారి తల్లితండ్రులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమాలలో పి ఈ టి ప్రేమారాణి ఉపాధ్యాయునులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏం శైలజ పాల్గొని విద్యార్థినులకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా డిస్టిక్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా విద్యార్థినులకు అభినందనలు తెలిపారు మరియు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ఎజె అరుణకుమారి మరియు విజిలెన్స్ ఆఫీసర్ కె సీతారాములు ప్రత్యేకంగా విద్యార్థినులను అభినందించారు

## పద్మశాలి కళ్యాణ మండపం పునఃప్రారంభం


### ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరు




**విజేత, హైదరాబాద్ బ్యూరో :** పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో పద్మశాలి సమాజానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్పల్లి నెహ్రూనగర్‌లో పునరుద్ధరించిన పద్మశాలి కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక హంగులతో కళ్యాణ మండపాన్ని పునర్నిర్మించి పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. సేవా సమితి ఆధ్వర్యంలో సమాజంలోని పేదలకు వృద్ధాప్య భవనాలు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ పద్మశాలి సమాజానికి అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం వివిధ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకు ఆ వర్గాలే ముందుకు వచ్చి సహకరించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ నర్మదా మల్లికార్జున్, మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక, పద్మశాలి కళ్యాణ మండపం చైర్మన్ నోముల రాంప్రకాష్, వైస్ చైర్మన్ సంగిశెట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జా

### ప్రభుత్వ భూములను కాపాడాలి
### తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన మాజీ వైస్ ఎంపీపీ, మాజీ వార్డు సభ్యు లు



**విజేత,అమీన్‌పూర్ :** అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ మాజీ వైస్ ఎంపీపీ కోకల శ్రీనివాస్ నేతృత్వంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అధికారులు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. బీరంగూడలోని ప్రసిద్ధ శంభునిగుడి సమీపంలోని సర్వే నంబర్ 783లో సుమారు 20 గుంటలు, అలాగే సర్వే నంబర్ 767లో సుమారు 3 గుంటల ప్రభుత్వ భూమి ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే అక్కడ ఆక్రమణలు బహిరంగంగా కనిపిస్తున్నాయని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూమిని కాపాడకపోతే భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల కోసం, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు స్థలం కొరత ఏర్పడుతుందని వినతిపత్రంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత సర్వే అధికారులతో సదరు సర్వే నంబర్లలో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ భూమికి స్పష్టమైన హద్దులను ఏర్పాటు చేయాలని, అక్రమణలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ వార్డు సభ్యులు సిహెచ్ లింగం గౌడ్, పట్లోళ్ల భాస్కర్ రెడ్డి, అమీన్ పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ తోనే
## పేదల సొంతింటి కల సాకారం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్
### మాజీ సర్పంచ్ తీర్మాల్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం లో భాగంగా శివోల సతీష్ నిర్మించుకున్న నూతన గృహని మాజీ సర్పంచ్ తీర్మాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ కొండపోచమ్మ డైరెక్టర్ కిషన్ లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. అర్హులైన పేదవారికి ఇళ్ళు మంజూరు చేసి నిర్మాణాలు చెపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ మెంబెర్ లక్ష్మణ్, గ్రామ ఉపాధ్యక్షుడు మలేష్,డేగల నర్సింలు,సుధాకర్ గౌడ్, లస్మయ్య,యాదగిరి ఉల్లే,మహేష్ గౌడ్ ,వేణుగోపాల్,శేఖర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

### కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
### నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతమ్



**విజేత మరిపెడ :** జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తొట్టి గౌతం అన్నారు. గురువారం ఆయన నీలికుర్తి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీలు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతం మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు ఎక్కువగా జరుగుతాయని, అర్హులైన ప్రతి కూలీకి పని కల్పించి లబ్ది చేకూరేవిధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని సూచించారు. ఎండలు పెరుగుతున్నందున పని ప్రదేశంలో నీడ, తాగు నీరు వంటి సౌకర్యాలు కల్పించే చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వలస కూలీలను నివారించేందుకు ప్రభుత్వం ఈ పనులు చేపట్టిందని, గ్రామంలోని జాబ్ కార్డ్ కలిగిన కూలీలు పనులను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్, శరత్, బిక్షం, తండా వెంకన్న, రసాల కొమురయ్య, లక్షది, ఆకుల వెంకన్న, అనపర్తి మధు, భరత్, రసాల నవ్య, కిరణ్ కుమార్, మారగాని రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గంధసిరి వెంకన్న, కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పట్టణంలో ఓపిడిఆర్ కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ అరెస్టులను తక్షణమే ఆపాలి

ఓపిడిఆర్ డిమాండ్



**విజేత ఖమ్మం :** ఖమ్మం పట్టణం వెలుగుమట్ల భూదానకాలనీలో నివసిస్తున్న పేదలఇళ్ళను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసి ఓపిడిఆర్ నాయకులమీద అక్రమ, అబద్దపు, తప్పుడు ప్రచారాలు చేస్తూ పోలీసులు తాళ్ళూరి కృష్ణ, మంకిడి లింగరాజు, ముడిగి రాములుని తేదీ 25-2-2026న అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపిడిఆర్) తీవ్రంగా ఖండిస్తున్నది. కోర్టు ఆర్డర్లను సైతం ధిక్కరించి, పేదప్రజలని లెక్కచేయకుండా ప్రభుత్వం పోలీసు బలగాల చేత నిర్దాక్షిణ్యంగా పేదల ఇండ్లను కూల్చివేసి, ప్రజలందరినీ నిరాశ్రయులను చేసింది. వారికి కనీస సహాయసహకారాలు అందించకుండా ప్రభుత్వము, పోలీసు యంత్రాంగం దుర్మార్గంగా వ్యవహరిస్తూ ఓపిడిఆర్ కార్యకర్తలమీద తప్పుడు ప్రచారాలు చేస్తూ, అక్రమ అరెస్టులు చేసి జైలులో నిర్బంధించారు. దీనిని ఓపిడిఆర్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. తప్పుడు ప్రచారాలను, అక్రమ అరెస్టులను, నిర్బంధాలను తక్షణమే ఆపాలి. నిస్సాహాయస్థితిలో వున్న ప్రజలందరికీ సహాయసహకారాలు అందించకుండా ప్రభుత్వం చేసిన దుర్మార్గమైన చర్యలను తక్షణమే ఆపి ప్రజలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వాళ్ళకు తిరిగి పునరావాసాన్ని కల్పించాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపిడిఆర్) డిమాండ్ చేస్తున్నది.

## గోపాల్పేట బాలికల హైస్కూల్లో విద్యార్థుల పాలన




**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గోపాల్పేట యందు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈనాటి కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు రుక్మిణి కలెక్టర్ గా, జానకి జిల్లా విద్యాధికారిగా, నర్మద పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా వ్యవహరించారు. మిగతా 11 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించారు. కలెక్టర్గా వ్యవహరించిన రుక్మిణి జిల్లా విద్యాధికారిగా వ్యవహరించిన జానకి ప్రధానోపాధ్యాయురాలు వ్యవహరించిన నర్మద అధికారుల వెంట ఉండి మధ్యాహ్న భోజనం ,పాఠశాలలో జరిగే కార్యక్రమాలను అధికారులకు చూయించి పర్యవేక్షణ చేయడం జరిగింది . ఒకరోజు వివిధ హోదాలలో విధులను నిర్వర్తించడం చాలా సంతోషంగా ఉంది, భవిష్యత్తులో కూడా మేము కలలుగన్న వృత్తులను చేపట్టి లక్ష్య సాధన దిశగా కృషి చేసి మా యొక్క భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చుకుంటామని విద్యార్థులు తెలియజేయడం జరిగింది. ఈనాటి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ఉపాధ్యాయులు చెన్న పద్మ ,వీరమని, షబానా, సునీత, ప్రవీణ , లక్ష్మి, మహేశ్వరి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి






**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు శ్రీశైలం వివాహం మమతతో గురువారం రామతీర్థం గ్రామంలో ఘనంగా జరిగిది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎరుకల భూమయ్య కుమార్తె నిశ్చితార్థంకు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా ఛైర్మన్ టి సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, పాపన్నపేట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ గురుమార్తి గౌడ్, నాయకులు దుర్గయ్య, బాబాగౌడ్,అంటోని,మాణిక్య రెడ్డి, చంద్రశేఖర్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

ప్రభుత్వ సీఎస్ ను కలిసిన పాత పెన్షన్ పోరాట సమితి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ ప్రభుత్వ సీఎస్ రామకృష్ణారావును పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగులు కలిసారు. గురువారం హైదరాబాద్ లోని సచివాలయం లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుని ఆయన చాంబర్ లో కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా, ఇటీవల హై కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎస్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2003ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్, రాష్ట్ర కోశాధికారి గుంటి వేణుగోపాల్,అసోసియేటడ్ అధ్యక్షులు పులిపాక కిషన్, నాయకులు వై. రవింధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవండి.. లక్ష్యాన్ని సాధించండి







ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు ప్రారంభం

8 వేల మంది విద్యార్థులకు సొంత నిధులచే ప్రత్యేక మోటివేషన్ క్లాసులు.. పరీక్షా సామాగ్రి పంపిణీ..

**పటాన్చెరు విజేత :** ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్చెరు, జెపి కాలనీ డివిజన్లతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర రావు నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్లు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసాగగా, విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం, ఏ.ఎన్.ఎం,టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి



**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం నామపూర్ గ్రామానికి చెందిన రైతు నర్సింహులు ప్రమాదవశాస్తూ విద్యుత్ షాక్ తో పొలం వద్ద బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి గురువారం నామాపూర్ గ్రామానికి చేరుకొని నర్సింలు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ షాక్ తో నరసింహులు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అనంతరం రూ 5 వేలు ఆర్థిక సహాయాన్ని బాధితులకు పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు.పద్మ వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స

మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు

యశోద హాస్పిటల్ వైద్యులు ప్రకాష్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రమాదవశత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నట్లు యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ)వైద్యులు పి. ప్రకాష్ వెల్లడించారు. గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం, ఈ బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీతో చేతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయన్నారు . అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వలన గాయాలు కావడం చాలా సాధారణమన్నారు. ముఖ్యంగా ఈ నరాల గాయాలు యవ్వనంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ గాయాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యున్ని సంప్రదించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారన్నారు.సరియైన సమయంలో నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఫలితాలు రావడంలో చాలా తేడా ఉంటుందన్నారు. ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలన్నారు.నరాల గాయాలు అయిన వ్యక్తుల చేతిలో కదలికలు ఉండకపోవడం?చేతిలో స్పర్శ లేకపోవడం దాని వలన చేయి చచ్చుబడినట్టుగా ఉండడం లేదా భుజము భాగం పని చేయకపోవడం , మోచేయి (ఎల్బో) మాత్రమే పని చేయకపోవడం , పూర్తిగా భుజం నుంచి చేతి వరకు పని చేయకపోవడం లాంటి రకరకాల ఇబ్బందులతో నరాల తీవ్రతని బట్టి లక్షణాలు ఉంటాయన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు చేతి కదలికలు లేకపోవడం స్పర్శ లేకపోవడం చచ్చుబడి పోయినట్లుగా ఉండడం ఉన్నప్పుడు చాలామంది వైద్యున్ని సంప్రదించడం లో జాప్యం చేస్తూ ఫిజియోథెరపీ చేయకుండా సరియైన సమయంలో వైద్యం తీసుకోకపోవడం వలన తగినంత ఫలితాలు చూడలేకపోతుంటామన్నారు.చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు నరాల శస్త్ర చికిత్సలు చేసే వైద్యులని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు?స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చున్నారు. చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని??తెగిన నరాలని జోడించడం కానీ లేదా తెగిన నరాలకి వేరే నరాలను జోడించడం??కండరాలను జోడించడం వల్ల టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.. బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ కారణంగా చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు . ఇలాంటి బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన వైద్యున్ని సంప్రదించి బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ కు తగిన వైద్యం తీసుకొవలన్నారు.ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్,బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ హైదరాబాద్ పాల్గొని పై పేర్కొన్న బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీపై అవగాహన కల్పించారు.

## చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుడిగాలి పర్యటన

రూ. 4.85 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం





**విజేత, చంద్రుగొండ :** అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం చంద్రుగొండ మరియు అన్నపురెడ్డిపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. సుమారు 4 కోట్ల 85 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, సంక్షేమ పథకాల పంపిణీ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు,ఉదయం 8 గంటల నుండి ఎమ్మెల్యే చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు, గుర్రంగూడెం, వెంకటయ తండా, పోకలగూడెం, గానుగపాడు, రావికంపాడు గ్రామాల్లో గ్రావెల్ రోడ్లు, సీ సీ రోడ్ల నిర్మాణం, ఎస్ఎచ్ జీ భవనాల ప్రారంభం, మరియు ప్రభుత్వ భవనాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు మరియు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం తర్వాత మద్దుకూరు, దామరచర్ల, చంద్రుగొండ, తిప్పనపల్లి, తుంగారం మరియు రేపల్లెవాడ గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు,బూరుగుడేం (యర్రగుంట) గ్రామంలో జరిగిన శ్రీ రామాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,యర్రగుంట మరియు అన్నపురెడ్డిపల్లి రైతువేదికల వద్ద ఏర్పాటు చేసిన సభల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు..

## సికింద్రాబాద్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిని దర్శించున్న ధన్ పాల్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సికింద్రాబాద్ జనరల్ బజార్ ప్రాంతంలో సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పునఃనిర్మాణం, విగ్రహ పునఃప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించినట్లు తెలిపారు. పునఃనిర్మాణం అనంతరం ఆలయం మరింత వైభవంగా, శోభాయమానంగా దర్శనమిస్తోందన్నారు. భక్తుల సమక్షంలో జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గారు మాట్లాడుతూ శ్రీ వాసవి అమ్మవారి ఆలయం శతాబ్దాల చరిత్రకు ప్రతీక అని, ఇలాంటి పురాతన దేవాలయాల పునర్నిర్మాణం మన సంస్కృతి,సనాతన ధర్మ పరిరక్షణకు బలాన్నిస్తుందని, ఆలయాలు సమాజ ఐక్యతకు కేంద్రబిందువులని పేర్కొన్నారు.అలాగే అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### సంత్ సేవాలాల్ ఆదర్శప్రాయుడు





**విజేత,అన్నపురెడ్డిపల్లి:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి, భోగ్ బండార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారేఆదినారాయణ హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా మహోత్సవంలో బంజారాలు భారీగా పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా బంజారా సోదర సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శి అని అన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, సమాజంలో ఐక్యతా భావం, నైతిక విలువల పెంపుకు ఆయన చూపిన మార్గం శాశ్వతమని అన్నారు. బంజారా సోదరులు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి మౌలిక సదుపాయాల కల్పన, విద్యా-ఉపాధి అవకాశాల విస్తరణ కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు బంజారా మహోత్సవాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, సమాజం అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు బంజారా ప్రముఖులు మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజ ఐక్యతతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. బంజారా యువత విద్య, ఉపాధి రంగాల్లో ముందంజ వేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ ,దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేసి మూఢనమ్మకాలు, హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగేలా బంజారాలకు హితోపదేశం చేస్తూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికఎమ్మెల్యే జారే ఆదినారాయణ,అన్నపురెడ్డిపల్లి డిప్యూటీ తహసీల్దార్ జగధీశ్వరి, దమ్మపేట తహసీల్దార్ కొప్పుల రాంనరేశ్ , చంద్రుగొండ తహసిల్దార్ సంధ్యారాణి అర్.ఐ వేంకటేశ్వరరావు ,జీపీఓ రెడ్డిమాళ్ళ శ్రీను,ఎంపీడీఓ మహాలక్ష్మి,ఎస్.ఐ విజయ్ సింహరెడ్డి ,సర్పంచ్ లకావత్ లక్ష్మి,ఉప సర్పంచ్ మారగాని అశోక్ శివాలయ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ,మల్లెల నర్సింహారావు , అటెండర్ పగిల్లపల్లి ఉపేందర్, బంజారాల నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# స్వగృహానికన్నా పాఠశాలనే మిన్న పాఠశాల వ్యవస్థాపకులు ఇరుపాజి నవిత నాగరాజ్ గౌడ్ వెల్లడి



**విజేత, ఆర్మూర్ :** ఇల్లు కట్టి చూడు,పెళ్లి చేసి చూడు అనేది ఒకనాటి పాత సామెత. పాఠశాల నడిపి చూడు, పత్రిక నడిపి చూడు అనేది నేటి మాట.అలా పాతికేళ్ల క్రితం విశ్వ నగరం హైదరాబాద్ లోని శ్యాంలాల్ ప్రాంతంలో స్థాపించబడిన పాఠశాల పేరు డాన్ బర్డ్స్ మోడల్ (హై) స్కూల్.తాను పుట్టి పెరిగిన స్వగ్రామం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్ మండల కేంద్రం. వేల్పూర్ లోని ఇరుపాజి కళావతి దామోదర్ గౌడ్ ల పుత్ర రత్నమే నాగరాజ్ గౌడ్.తండ్రి వృత్తిరీత్యా గీత కార్మికుడు.తల్లి ఆదర్శ గృహిణి.కొన్నేళ్లు బీడీ కార్మికురాలుగా కూడా పనిచేసింది.నాగరాజ్ గౌడ్ విద్యనభ్యసిస్తున్న కాలంలోనే విద్యాసేవ చేయాలనే తలంపుతోనే డాన్ బర్డ్స్ పాఠశాలను నెలకొల్పి విద్యాసేవే పరమావధిగా భావిస్తూ ఉన్నత ఆశయాలతో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సదాశయంతో సదా విద్యా సేవలోనే తరిస్తున్న ఆదర్శ దంపతులు ఇరుపాజి నవిత నాగరాజ్ గౌడ్. తమ శ్వాస ధ్యాస అంతా డాన్ బర్డ్స్ పాఠశాలనే. పాఠశాల స్థాపించి, వివాహితులై పాతికేళ్లైన సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో "పాతికేళ్ల విద్యా పండుగ"ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు నవిత నాగరాజ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో వచ్చిన ఆదాయంతో పాఠశాలకు స్వంత భవనాన్ని నిర్మించడమైనది.మేం మాత్రం 25 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని అద్దె భవనాల్లోనే ఉంటున్నాం. అందుకే మాకు "స్వగృహానికన్నా పాఠశాలనే మిన్న" అని సగర్వంగా చెబుతున్నాము.ఈ శుభ సందర్భంగా తమ జననీ జనకులైన ఇరుపాజి కళావతి దామోదర్ గౌడ్ లను ఎంతో ప్రేమతో ఘనంగా సత్కరించడం మాకు భగవంతుడు ప్రసాదించిన మహాభాగ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తమ కూతుళ్లు ఇరుపాజి లలిత, ఇరుపాజి శోభ పాల్గొన్నారు.

# మాతృభాషల తోనే వికాసం





రాష్ట్రీయ పండిత పరిషత్ సభలో డీఈఓ పి. అశోక్






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్యా జీవితంలో ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషతోనే హృదయ వికాసం కలుగుతుందని దాని వలన జీవితం సుసంపన్నమౌతుందని డీఇవో పి. అశోక్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు అంబేద్కర్ భవన్ కేంద్రంగా జరిగాయి ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు తెలుగు హిందీ ఉర్దూ భాషలలో ప్రతిభా పాటవా పరీక్షలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతిని అందించే కార్యక్రమం అలాగే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి రాష్ట్రీయ పండిత పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు జమీలుల్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో అన్ని విషయాల మీద ప్రత్యేక దృష్టిని విద్యార్థులు ఉంచాలని,పరీక్షల లోపు ఈ మధ్యకాలంలో చేసే అభ్యాసమే అధిక మార్కులు సాధించడానికి దోహదం చేస్తుందన్నారు. తెలుగు,హిందీ,ఉర్దూ భాషలలో ప్రావీణ్యం సాధించడానికి దోహదం చేసే ఇలాంటి ప్రతిభాపోటీలను నిర్వహించడం సంతోషదాయకమని నిర్వాహకులను అభినందించారు. విజేతలైన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం లో ప్రధాన వక్త, ప్రముఖ పద్యకవి తల్లావజఝుల మహేశ్ బాబు మాట్లాడుతూ మాతృభావన భారతీయ సంస్కృతి లో భాగమనీ అందులో ప్రధాన మైనది మాతృభాష అని అన్నారు. మాతృభాషలో పట్టును సాధించిన వారికి జీవితం మీద పట్టును, వికాసాన్ని కలిగిస్తుందన్నారు.ఈ సభలో మల్లారం ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, ప్రముఖ కవి డాక్టర్ గంట్యాల ప్రసాద్ రచించిన తెలుగు వెలుగు శతకం పుస్తకాన్ని డీఇవో ఆవిష్కరణ చేసారు. ఈ సభలో పండిత పరిషత్తు రాష్ట్ర, జిల్లా బాధ్యులు కె. వి. రమణాచారి, ఘనపురం దేవేందర్,గంట్యాల ప్రసాద్, డాక్టర్ ఓంప్రకాశ్ బోచ్కర్, శివనాగమణి, షాలి అరుణోదయ, అపర్ణ,డా.మక్బుల్ హుస్సేన్, మహ్మద్ అబ్దుల్ అజీమ్,వ్యాస్,ప్రవీణ్ శర్మ,కోకిల నాగరాజు, శ్రీనివాస్, శ్రీమన్నారాయణ చారి,తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన రెండువందల పై చిలుకు మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి ప్రతిభ పోటీలలో విజేతలుగా తెలుగులో ప్రథమ బహుమతిని సిర్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం. మాధురి ఎం. హరిణి, రెండవ బహుమతులు నీహారిక, అభినయ్, అక్షయ, శ్రావ్య,ప్రణతి,అభిత గెలుచుకున్నారు. హిందీలో ప్రథమ బహుమతి సిహెచ్ జ్యోతిక కేజీబీవీ రుద్రూర్,రెండవ బహుమతులు ఏ మోక్ష, ఫాతిమార గౌస్ సాన్విక, సిద్ధార్థ,వైశాలి భవ్యశ్రీ గెలుచుకున్నారు. ఉర్దూలో గవర్నమెంట్ హై స్కూల్ ఖలిల్వాడి మహీన్, ప్రథమ బహుమతిని,రెండవ బహుమతులను శుభాశీర్దోస్ ఆఫిఫానాస్ జబియా సిమాబ్, లైబా ఫిర్దోజ్ గెలుచుకున్నారు

# మానవ సంక్షేమం శ్రేయస్సుకు మహా యజ్ఞాలు

**విజేత, ఆర్మూర్ :** హైందవ ధర్మంలో యజ్ఞం విశేషమైంది. వేద సంస్కృతి యజ్ఞాన్ని దేవకార్యంగా భావించింది. కృతజ్ఞతకు,స్వార్థ త్యాగానికి ప్రతీకలైన యాగాదులను పూర్వం అన్ని వర్గాల వారు ఆచరించేవారు. మానవ సంక్షేమం,శ్రేయస్సు కోసం మహర్షులు ఐదు రకాల యజ్ఞాలను నిర్దేశించారు. త్యాగమయంగా జీవించడమే యాగమని నిర్వచించారు. అచ్చంగా అదే కోవలో ఆర్మూర్ మండలం అంకాపూర్ వైదిక ధ్యాన యోగ ఆశ్రమంలో అధర్వవేద పారాయణ మహా యజ్ఞాల్ని గురువారం శ్రీధరానంద భారతి స్వామి,వేద పునీతానంద భారతి స్వామి శాస్త్ర ప్రకారం నిర్వహించారు. తర్వాత యజ్ఞ దంపతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ సర్వప్రాణులు అన్నంతో పోషణ పొందుతాయి.వర్షం వల్ల అన్నం ఉత్పత్తి అవుతుంది.వర్షాలు మేఘాల వల్ల, మేఘాలు యజ్ఞాల మూలంగా ఏర్పడతాయి.చేసే ప్రతి కర్మను యజ్ఞంగా భావించాలని మన ధర్మ గ్రంథాలు ప్రబోధించాయి. కర్మకు యజ్ఞానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని గీతలో కృష్ణుడు గుర్తు చేశాడు. అన్ని యజ్ఞాల కన్నా జ్ఞాన యజ్ఞం శ్రేష్టమైందన్నాడు. భీష్మాచార్యులు విష్ణు సహస్రనామాల్లో పరమాత్మను యజ్ఞ స్వరూపుడిగా కీర్తిస్తే, విశ్వమంతా యజ్ఞమయమని తైత్తిరియోపనిషత్తు పేర్కొంది. హృదయాన్ని ధునిగా భావించి, ఆలోచనలను సమిధలుగా సమర్పించి, వివేకాన్ని, విచక్షణని అగ్నిగా రగిలించగలిగితే జ్ఞానం అనే విభూతి లభిస్తుంది. దేవతల తర్వాత తల్లిదండ్రులదే పూజ్య స్థానం.వారి రుణాన్ని తీర్చుకునే ప్రక్రియ పితృ యజ్ఞం. శ్రీరాముడు,శ్రీకృష్ణుడు వంటి అవతార పురుషులు కూడా ఈ యజ్ఞాల్ని నిష్టగా ఆచరించారు. బతికుండగా తల్లిదండ్రులకు సేవ చేయాలని అని అన్నారు.




# అల్లాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం





**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అంతర్గం కరణ్ మహారాజ్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం హన్మంత్ షిండే మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ధర్మం, న్యాయం, స్వాభిమానంతో పాలన సాగించిన మహానుభావుడిగా శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ప్రజల స్వేచ్ఛ, స్వరాజ్యం కోసం ఆయన సాగించిన పోరాటాలు ఆదర్శప్రాయమని అన్నారు. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సినవని సూచించారు. ఇటువంటి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కారేగాం తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యత, శుభ్రత,?వంట విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పోషక విలువలతో ఉండాలని, శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ పాఠశాల సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ గారి ఈ చర్యకు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25వ,జిల్లా మహాసభ



**విజేత ఖమ్మం :** సిల్వర్ జూబ్లీ మహాసభ 28 న సమావేశం జరుపుకొనుటకు ఎస్సార్ కన్వీన్షన్ హాల్ లో నిర్ణయించడమైనది కావున ప్రతి గ్రామీణ వైద్యుడు ఈ సమావేశం విజయవంతం చేయాలని కోరుతున్నాము ప్రస్తుతం గ్రామీణ వైద్యుల పరిస్థితి అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నది. ఒకపక్క ఎన్ ఎంసీ దాడులు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలకు గురికావలసి వస్తుంది వీటిని అన్నిటిని అధిగమించాలంటే ఈ మహాసభను విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నది. నేను ఒక్కడినే వెళ్లకపోతే ఏమి అవుతుందిలే అని అనుకోకుండా అందరూఈ సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరుతున్నాము జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు (బి వి ఆర్) జిల్లా ప్రధాన కార్యదర్శి వి . వీరాచారి, ఉపాధ్యక్షులు ఎం . శ్రీనివాసరావు, కోశాధికారి ఏ. అమృతరావు, సహాయ ప్రచార కార్యదర్శి ఎం. రఘు ఎస్.సోమశేఖర్ బి .నాగేశ్వరరావు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్.. నారాయణలో..!

### గౌరవ అతిథిగా ఆర్ అండ్ డి స్వాతి లక్ష్మి..

### ముఖ్య అతిథిగా డిజిఎం రిజ్వనాఇమ్రాన్





**విజేత హన్మకొండ బ్యూరోచీఫ్ :** హన్మకొండ నక్కలగుట్ట సమీపన నారాయణ విద్య సంస్థలో (కార్పొరేట్ ) నెత్రుత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహింయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ వి అలేఖ్య ప్రకటనలో తెలిపారు,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనాఇమ్రాన్, ఆర్అండ్ డి స్వాతిలక్ష్మి హాజరయ్యారు,అనంతరం డిజి ఎం రిజ్వనాఇమ్రాన్ మాట్లాడుతూ...పాఠశాలలో చిన్న వయసు నుండే విద్యర్థి, విద్యార్థినీలు వారి స్వంత నెత్రుత్వంలో కార్యక్రమం జరుపుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు అదేవిదంగా వారు తల్లీ దండ్రులకు చూపించే నెత్రుత్వంలో ఎంత వారుకు అభ్యాసం, నైపుణ్యం, వారిలో దాగివుందో బహుతికంగా తల్లీదండ్రులు చూడవచన్నారు,తరగతి గదులు అలంకరణలో విద్యార్థుల ముఖ్య పాత్ర ఉటుందన్నారు, ఈ కార్యక్రమంలొ ప్రిన్సిపల్ వి అలేఖ్య, కో ఆర్డినేటర్ శ్యామల, వైస్ ప్రిన్సిపల్ అనూష ఉపాధ్యాయబృందం తల్లి దండ్రులు పాల్గున్నారు.

# ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నాం- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

### పెద్ద కోరుకొండిలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.





**విజేత, సత్తుపల్లి :** కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామంలో ఎస్సి సబ్ ప్లాన్ నుండి మంజూరైన 95 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తమ లక్ష్యమని ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ 95 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్ల పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కోరుకొండి గ్రామ సర్పంచ్ దేవవరపు నాగమణి, ఏఎంసీ చైర్మన్ నీరజ, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రావు, కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ విభాగాల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో న్యాయవాదుల

# దీక్షకు మంత్రి శ్రీహరి మద్దతు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా ఆత్మకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల రక్షణ చట్టం అమలు కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరై సంఘీభావం ప్రకటించారు. దీక్షలో పాల్గొన్న న్యాయవాదులతో మాట్లాడిన మంత్రి, వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ నాయకులు మంత్రికి వినతిపత్రం అందజేసి, చట్ట సాధన కోసం మద్దతు కోరారు. మంత్రి స్పందన పట్ల న్యాయవాదులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రత నియమాలపై

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై





**విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జాంబిగి(కె) చౌరస్తా వద్ద గల వివేకానంద ఉన్నత పాఠశాలలో అరివ్ ఆలివ్ కార్యక్రమంలో భాగంగా గురువారం రహదారి భద్రత నియమాలపై మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా చూసే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అందరూ ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని వాహన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని బైక్ నడిపేవారు హెల్మెట్, కారు,ఇతర వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే చరవాణిలో మాట్లాడుతూ మరియు వేగంగా వాహనాలు నడపొద్దని మీ తల్లిదండ్రులకు తెలిసిన వారికి అర్థం అయ్యేల చెప్పాలని మీరు కూడా ఇలాంటి విషయాలు తెలుసుకుని అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు,అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్,పాదచారుల భద్రత,రోడ్డు దాటే విధానం,అండర్ ఏజ్ డ్రైవింగ్ ప్రమాదాలు వంటి అంశాలను వివరించారు.

## బిచ్కుంద మండలంలో గంజాయి

## స్వాధీనం అక్రమ కల్లు రవాణాపై చర్యలు





**విజేత పిట్లం :** బిచ్కుంద మండల పరిధిలో మత్తు పదార్థాలు, అక్రమ కల్లు రవాణాపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ వర్గాల వెల్లడించిన వివరాల ప్రకారం, నమ్మదగిన సమాచారంతో డోంగ్లి గ్రామంలో అంబాలాల్ అర్జున్ (76), తండ్రి శ్యాంరావు నివాస గృహాన్ని తనిఖీ చేయగా సుమారు 150 గ్రాముల ఎండు గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అలాగే బోలక్‌పల్లి గ్రామ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, వాజిద్‌నగర్ గ్రామానికి చెందిన సుంకరి సాయగౌడ్ (68) తన ద్విచక్ర వాహనంపై మూడు పాత్రల్లో (ప్రతి ఒక్కటి 35 లీటర్ల సామర్థ్యం) మొత్తం 105 లీటర్ల కల్లును అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. నిందితుడిని అదుపులోకి తీసుకొని వాహనం, కల్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో వలయ అధికారి సత్యనారాయణతో పాటు ఉప పరిశీలకుడు నాగేష్, సిబ్బంది పరుశురాం, నవీన్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు. మత్తు పదార్థాల విక్రయం, కొనుగోలు, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలను అరికట్టేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబానికి

## అండగా స్నేహ సేవ ఫౌండేషన్



**విజేత, కమలాపూర్ :** కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో వేల్పుల ఓదెలు గతవారం క్రితం గుండెపోటుతో అకాల మరణశీ చెందాడు. మరణించిన ఆ కుటుంబానికి స్నేహ సేవ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి మరియు సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గ్రామ సర్పంచ్ కోడిగూటి చేరాలు, మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యవస్థాపకులు వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాని సుమన్ ,, కలిసి 50 కేజీల బియ్యం అందివ్వగా గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీడీవో తొగరి హనుమయ్య రూ.1500 రూపాయలు,మాటూరి రమణచారి ముఖ్యసలహాదారులు 1000.రూపాయలు సహాయక కార్యదర్శి కాంద్రగుల ప్రసాద్ రూ 1000 రూపాయలు, స్పోర్ట్స్ కార్యదర్శి కన్నెబోయిన కిరణ్ యాదవ్ రూ.1000 రూపాయలు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొబ్బెట కిరణ్ 500 రూపాయలు, కలిపి రూ. 5000 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగూటి చేరాలు, ఉప సర్పంచ్ జనగాని చారిబాబు, స్నేహ సేవ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీడీవో తొగరి హనుమయ్య, వర్కింగ్ అధ్యక్షుడు జనగాని సుమన్, యాదవ సంఘం అధ్యక్షులు తమ్మడబోయిన సంపత్, ఇసంపల్లి ప్రభాకర్, దాసరి ధనంజయ్, తదితరులు పాల్గొన్నారు..

## పాతికేళ్ల కల నెరవేరేనా బెల్లంపల్లి ప్రజల చిరకాల కోరిక తీరేనా మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేలు

## ప్రత్యేక చొరవ చూపుతారా! బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాల గా అప్గ్రేడ్ చేస్తారా

**అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఐఫండ్స్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్**

**విజేత బెల్లంపల్లి :** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఎఐఎఫ్డిఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల, యువకుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం1993 సంవత్సరంలో బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని, బెల్లంపల్లి సింగరేణి ప్రాంతం కావున ఈ కళాశాలలో మైనింగ్,ఎలక్ట్రికల్ ఇన్స్ట్రుమెంటేషన్ మరియు ఇతర కోర్సులను అందుబాటులో ఉంచిందని, ప్రతి సంవత్సరం వందలాదిమంది విద్యార్థులు ఈ కోర్సులను అభ్యసిస్తున్నారని, ఉత్తీర్ణులవుతున్నారని, మారుతున్న కాలంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా సాంకేతిక విద్యను మేలవించి కొత్తగా 2026-27 సంవత్సరానికి గాను ఆటోమేషన్ అండ్ రోబోటిక్ కోర్సును విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా 6 కోట్ల రూపాయలతో అధునాతనమైన ల్యాబ్ సౌకర్యంతో నూతన కోర్సును మన బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశపెట్టబోతున్నారని,ఇది చాలా సంతోషకరమైన విషయమని ,నూతన కోర్సులను ప్రవేశపెట్టడంతో పాటు ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని ఇక్కడి ప్రజలు, విద్యార్థులు కోరుకుంటున్నారని, రాజకీయ నాయకులు ఎలక్షన్లు వచ్చినప్పుడల్లా ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేస్తామని కల్లబొల్లి మాటలుచెబుతూ ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని,నాటినుండి నేటి వరకు పాలిటెక్నిక్ కళాశాలగానే మిగిలిందని ,ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని అప్గ్రేడ్ చేయించలేదని, దీనివల్ల విద్యార్థులు కరీంనగర్, వరంగల్,హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్తోమత లేక సాంకేతికవిద్యకు(ఇంజనీరింగ్) దూరమవుతున్నారని,గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది కళాశాలలను ఇంజనీర్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని, అందులో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల పేరు లేకపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపి, మంత్రి గార్లు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటును అందిస్తూ, వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు



# దేశ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమైన ప్రధానమంత్రి మోడీ రాజీనామా చేయాలి








**ఢిల్లీ లో 3వ రోజు యువజన కాంగ్రెస్ శాంతియుత నిరసన కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్.**

**విజేత ఖమ్మం :** ప్రపంచ దేశాలలో భారత దేశ ప్రయోజనాలు కాపాడటంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా విఫలమయ్యారని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అన్నారు. చైనా మార్కెట్లో కేవలం మూడు లక్షల రూపాయలకు దొరికే ఒక రోబోని తీసుకువచ్చి 350 కోట్లు ఖర్చుపెట్టి భారతదేశంలో తయారు చేసినట్టు ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు ప్రదర్శించి భారత దేశ పరువును తీశారని సాయి అన్నారు. భారత దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్ లో ఈ విధంగా ప్రదర్శించి భారతదేశం పరువును తీసినందుకు గాను నిరసన తెలియజేసిన అఖిల భారత యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడమే కాకుండా, అకారణంగా అఖిల భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను ఎటువంటి కారణం లేకుండా అరెస్టు చేసి విడుదల చేయకపోవడం మోడీ అరాచక పాలనకు పరాకాష్ట అని సాయి వెల్లడించారు అలాగే అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ ను అరెస్టు చేసిన వెంటనే తెలంగాణ యువజన కాంగ్రెస్ బృందంతో కలిసి ఢిల్లీ లో గత మూడు రోజుల నుండి జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేస్తున్నట్టు సాయి వెల్లడించారు. రాబోయే 24 గంటల్లో ఉదయభాను చిబ్ ను విడుదల చేయకపోతే తీవ్రమైన ఆందోళనకు దిగబోతున్నట్టు సాయి వెల్లడించారు. ఢిల్లీలో జరుగుతున్న నిరసనల్లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ తో పాటు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి బృందం కూడా ఉన్నారు.

# అల్లాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అంతర్గం కరణ్ మహారాజ్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం హన్మంత్ షిండే మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ధర్మం, న్యాయం, స్వాభిమానంతో పాలన సాగించిన మహానుభావుడిగా శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ప్రజల స్వేచ్ఛ, స్వరాజ్యం కోసం ఆయన సాగించిన పోరాటాలు ఆదర్శప్రాయమని అన్నారు. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సినవని సూచించారు. ఇటువంటి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## మంజుల మనసు మమతల తోట ...



పదవి కాదు ఆమె గౌరవం, ప్రజల ప్రేమే ఆమె ఆభరణం. రైతు కష్టంలో తోడు నిలిచి, గ్రామ గుండెలో దీపం వెలిగించి, మాటల్లో ధైర్యం... చర్యల్లో సేవా స్ఫూర్తి. అమ్మగా ఆదరణ... నాయకురాలిగా మార్గదర్శనం... అందుకే మంజుల పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయి! నాయకత్వం ఆమె శ్వాస అడుగులు వేస్తే అభివృద్ధి దారి, చూపులు సారిస్తే ఆశల జ్యోతి. అన్యాయం ఎదురైతే ఆమె స్వరం గర్జన! బలహీనుల బలంగా, రైతుల ఆశగా, మహిళల గౌరవంగా నిలిచే శక్తి --- మంజుల! మహిళా శక్తి రూపం ప్రజల కోసం పుట్టిన పాదం సమాజాన్ని మలిచే శక్తి మంజుల!

**రచన :** మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.

## మల్ రెడ్డి బాల్ రెడ్డి లోక కళ్యాణ వేదిక

## కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణానికి శంకుస్థాపన

**మౌలిక వసతుల విస్తరణకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం.**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**





**విజేత, ఇబ్రహీంపట్నం :-** గ్రేటర్ హైదరాబాద్ ఆదిభట్ల సర్కిల్ తుర్కయాంజాల్ పరిధిలోని తొర్రూర్ లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్ రెడ్డి బాల్ రెడ్డి లోక కళ్యాణ వేదిక, కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల విస్తరణకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని, కమ్యూనిటీ హాల్ సామాజిక కార్యక్రమాలు, వివాహాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని, క్రీడా ప్రాంగణం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపి మల్ రెడ్డి యాదిరెడ్డి, నాయకులు వంగేటి లక్ష్మా రెడ్డి, తొర్రూర్ రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలు సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోసం గ్రామంలో పోచమ్మ

## అమ్మవారి ప్రాణప్రతిష్ఠ ఘనంగా





**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం మోసం గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమం పూర్తయింది. ముఖ్య అతిథులుగా కోనేరు కోనప్ప - రమాదేవి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, గ్రామ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థించారు. సర్పంచ్ పద్మ -వసంత్ రావు, ఉపసర్పంచ్ రోహిణి పుష్పలత రామయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## ఇందిరమ్మ గృహం పేదల ఆత్మగౌరవం

**సర్పంచ్ వినోద్**





**విజేతా, ములకలపల్లి :** ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామం అంబేద్కర్ నగర్లో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ ఆయన మాట్లాడుతూ పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా లిఇందిరమ్మ గృహం ఉన్నదని అంబేద్కర్ నగర్లో మిగిలి ఉన్న 35 కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యే విధంగా లిమంత్రి పొంగులేటి గారు మ్మెల్యే జారే లి దృష్టికి తీసుకు వెళతానని తెలిపారు కార్యక్రమంలో లివార్డు సభ్యులు పిడియాల వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ పిడియాల బుజ్జిబాబు పంచాయతీ సూపర్ వైజర్ సురేష్ పాల్గొన్నారు

# అంతా మా ఇష్టం!

## విద్యాధికారులతో మాకు పని లేదు

## విద్యావ్యవస్థ అంటే మాకు లెక్కలేదు!

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆల్ ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అనే పేరుతో నగరంలో దాదాపు నెల రోజుల కన్నా ముందు నుంచే విపరీతమైన హోర్డింగ్స్ లతో ప్రచారం జోరుగా కొనసాగిస్తున్న ఒక కార్పొరేట్ యాజమాన్యంకు ఇప్పటి వరకు ఎలాంటి భవనం లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు అంటున్నారు. ఆ స్కూల్ కు భవనం లేకుండానే స్టాఫ్ రిక్రూట్ మెంట్ లేకుండానే అడ్మిషన్లకు పాల్పడుతూ విద్యాధికారుల మాటను సైతం లెక్కచేయకుండా ఎవరైతే మాకేంటి అనే రీతిలో ప్రవర్తిస్తున్నారు. హోర్డింగ్ ప్రచారాల వల్ల విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్లు పొందిన మోసపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇలాంటివి జరిగితే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేసిన సంఘటనలు ఉన్నాయని వారు గుర్తు చేస్తున్నారు. ఆ స్కూల్ హోర్డింగ్ లు కూడా తొలగించాలని, అడ్మిషన్లు నూతన సంవత్సరం ప్రారంభమని హోర్డింగ్ లు పెట్టడం వల్ల భవనం స్కూల్లో ఎవరైనా విద్యార్థులు అడ్మిషన్ తీసుకుంటే విద్యా సంవత్సరం నష్టపోతారు కాబట్టి ఆ హోర్డింగ్స్ ను తక్షణమే తొలగించాల్సిందిగా ఇప్పటికే మునిసిపల్ కమిషనర్ కి విద్యాధికారి లేఖను కూడా అందజేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు మున్సిపల్ శాఖ వారు స్పందించి ఆ హోర్డింగ్ లు కూడా తొలగించిన పరిస్థితి లేదు. విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోతారని చెప్పినప్పటికీ పెడచెవిన పెడుతూ విద్యాధికారి ఇచ్చిన నోటీసులను కూడా నిర్లక్ష్యంగా మున్సిపల్ శాఖ వారు చేస్తున్నారు. అంతేకాకుండా భవనమే లేనటువంటి స్కూల్లో క్లాసులు ఎక్కడ నిర్వహిస్తారు? ఇప్పటికే అడ్మిషన్స్ ఓపెన్ అని విద్యా సంవత్సరం రాకముందే వారి జూనియర్ కళాశాలలో స్కూల్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు, ఒక కళాశాలలో అనుమతి లేనటువంటి స్కూల్ కి సంబంధించిన అడ్మిషన్లు చేయడమనేది దారుణమన్నారు. ఇవన్నీ చూస్తున్నా ఇప్పటివరకు కూడా ఇలాంటి చర్యలు తీసుకోకపోవడానికి కారణం స్కూల్ కి ఎలాంటి పర్మిషన్ విద్యాశాఖ నుంచి లేదు. దానికి కనీస భవన సదుపాయం లేదు కాబట్టి జిల్లా విద్యాశాఖ అధికారి కూడా ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అనేదానికి అసలు పర్మిషన్ లేదని చెప్పి ప్రభుత్వ ప్రకటన ఇవ్వడం కూడా జరిగింది. ఏది ఏమైనా ఇప్పటికైనా కనీసం మున్సిపల్ శాఖ వారు స్పందించి విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ఆ హోర్డింగ్లు తొలగిస్తారా లేదా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏదైతే పర్మిషన్ రాకముందే ఇంత హద్దు దాటి వ్యవహరిస్తూ విచ్చలవిరిగా ప్రచారం చేస్తూ అనుమతులు లేకుండా అడ్మిషన్లకు పాల్పడుతున్నా ఈ విద్యా సంస్థకే జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి ఇస్తారో ఎవరో వచ్చి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏది ఏమైనా కొత్త విద్యాసంస్థలు వచ్చినప్పుడు ఖచ్చితంగా పకడ్బందీగా చర్యలు తీసుకుని ముందడుగు వేస్తే బాగుంటుందని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఖమ్మం వెలుగుమట్ల భూదాన్

# భూముల కూల్చివేతకు చంద్రబాబుకు సంబంధం లేదు

### జర్నలిస్టు రఘు వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని తీవ్రంగా ఖండించిన ఖమ్మం టిడిపి నేత వనమ వాసు.



**విజేత ఖమ్మం :-** అభివృద్ధి కోసం అడుగడుగునా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు తెలంగాణలో పేదల ఇండ్లు కూల్చివేతకు ఏమిటి సంబంధం అని ఖమ్మం టిడిపి నేత వనమా వాసు తీవ్రస్థాయిలో మండిపడ్డారు, జర్నలిస్ట్ అయి ఉండి ప్యాకేజీ కోసం పక్క రాష్ట్ర సీఎం పై విషం చిమ్మటం మీకు తగదనిప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబును టీడీపీని తెలంగాణలో నిలువనివ్వకుండా చేయడంలో భాగమేనని అన్నారు, బాబు నీ విమర్శించడం అంటే సూర్యుడి మీద ఉమ్మివేసినట్లే ఏముతుందో తెలుసు కదా రఘు, దాసరి శ్రీనివాస్, అది తిరిగి మీ ముఖాల మీదే పడుతుంది, పేదల పక్షపాతి చంద్రబాబు నాయుడు, సొంత ఇల్లు లేని పేదోడికి ఇల్లు కట్టి ఇచ్చిన ఘనత టీడీపీ పార్టీది మీకు కళ్లు ఉంటే ఒక సారి వెళ్ళి దానవాయి గూడెం, ఆగ్రహారామ్, వెలుగుమట్ల, కాలనీలో నివాసం ఉంటున్న అక్కడ పేద ప్రజలును అడగండి, టిడిపి పార్టీ ఎన్టీఆర్, చంద్రబాబుల హయాంలోనే మాకు సొంత ఇంటి కల నెరవేరిందని చెప్పుతారు, టిడిపి పార్టీ స్థాపించిన నుండి చరిత్ర చూసుకో చంద్రబాబు కుల, మత రాజకీయాలు చేయ లేదు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సుపరిపాలన, పారదర్శకమైన, నీతి నిజాయితీలతో ప్రజలకు సేవ చేస్తున్నారూ. మీ స్థాయి మరచి పక్క రాష్ట్ర సీఎం పేరు ఎత్తడం మీ స్వలాభం కోసం మూర్ఖత్వపు ప్రచారం చేసుకోవడం కోసమా అని మండిపడ్డారు.

# ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపండి

### జర్నలిస్టు రఘు ఈ ఘటనలో చంద్రబాబు పేరు ఎత్తడం పట్ల తీవ్రంగా మండిపడ్డ ఖమ్మం టీడీపీ నేతలు.



**విజేత ఖమ్మం నగరం:** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకునే క్రమంలో నిరుపేదలైన ప్రజల ఇళ్లను కూల్చడం పై స్పందించిన ఖమ్మం జిల్లా టిడిపి నేతలు కేతినేని హరీష్, వాసిరెడ్డి భాస్కరరావు, లు విలేకరులతో మాట్లాడుతూ నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కాళ్లపై పడినా కనికరం చూపలేదని, నిలువ నీడ లేకుండా చేసి రోడ్డున పడేశారని బాధితుల కన్నీటి బాధ పట్టనట్లు పూర్తి చేశారని మండిపడ్డారు, పొద్దంతా కష్టపడి పనులు చేసుకునే కూలీలపై దౌర్జన్యం చేసి నేలమట్టం చేయడం అత్యంత దారుణమని అన్నారు, రోజువారి కూలీలు అప్పులు తెచ్చి ఇల్లు నిర్మించుకుంటే అకస్మాత్తుగా ఉదయాన్నే జేసిబి లతో 2 వేల మంది పోలీసుల సహాయంతో అభాగ్యుల ఇళ్లు కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, బిక్కు బిక్కుమంటు ఎటు పోవాలో ఎక్కడ ఉండాలో తేలిక చంటి పిల్లలతో పునరావాస కేంద్రాల్లో తల దాచుకోవాల్సి పరిస్థితిని చూస్తే అత్యంత దారుణమని అన్నారు, గత 8 సంవత్సరాలుగా ఇళ్ళ నిర్మాణాలు జరుగుతుంటే కరెంటు మీటర్లు ఎందుకు ఇచ్చారని, ప్రభుత్వ భూములలో భారీ నిర్మాణాలు చేపట్టవద్దని తెలపని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, జర్నలిస్ట్ రఘు, ఈ ఘటనకు కులం రంగు పూయడమే కాక పక్క రాష్ట సీఎం చంద్రబాబు హస్తం ఉందని అసత్యపు ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అని ఖండించారు,టిడిపి పార్టీ స్థాపించినప్పటికీ జర్నలిస్టు రఘు, తమరు పుట్టి ఉందరు నీకు తెలుసో లేదో తెలుగు రాష్ట్రాల్లో ఏ గ్రామానికి వెళ్లిన తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, హయాంలోనే ఇళ్ల స్థలాలు సొంతింటి కల నెరవేరిందని చెబుతారు, చరిత్ర చూసుకో వేల ఎకరాల్లో పరిశ్రమలు స్థాపించి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించిన చంద్రబాబు ఈ కొద్దిపాటి భూమికి చంద్రబాబు హస్తం ఉందని తప్పు మాట్లాడారు, తక్షణమే జర్నలిస్టు రఘు, దాసరి శ్రీనివాస్, తమ మాటలను వెనక్కి తీసుకోవాలి లేకుంటే దానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్నెటి పృధ్వీ, నాగండ్ల లక్ష్మణ్, వెంకన్న, శివ తదితరులు ఉన్నారు.

# కందుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవములు



**విజేత, సత్తుపల్లి :** వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో అతి ప్రాచీనమైన దేవాలయం సుమారు 500 సంవత్సరం కాలంనాటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు కళ్యాణ మహోత్సవములు ఈనెల 27 నుండి మే 4 వరకు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బండికి వెంకట కృష్ణారెడ్డి దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి ప్రతాపురం నారాయణ చార్యులు తెలిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఈనెల 27న ధ్వజారోహణ స్వామివారి ది : 28 న ఎదుర్కోలు ఉత్సవం మార్చి 1వ తారీఖున శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం ది : 2 న స్వామి వారి దివ్య రథోత్సవం ది : 3 న దొంగల దీపోత్సవం ఆరోజు చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 1 గంట నుండి దేవాలయం మూసి వేయబడును అని మరల ది : 4 న ఉదయం 6 గంటలకు దేవాలయం తెరువబడును అని తెలిపారు. అదేరోజు స్వామివారి పవళింపు సేవ ఉత్సవం జరుపబడునని ప్రతిరోజు తీర్థప్రసాదాలు కలవని. ప్రతి రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు కలవని అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి వెంకటకృష్ణారెడ్డి కార్యనిర్వహణ అధికారి దేవదాయ శాఖ ప్రతాపురం నారాయణచార్యులు మరియు మధు కరణ్ వెంకన్న ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాంబు బెదిరింపు..


**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** గురువారం హన్మకొండ జిల్లాలో కోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో లాయర్లు, కక్షిదారులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీంతో కోర్టు ఆవరణలో టెన్షన్ టెన్షన్‌గా ఉంది. సమాచారం అందిన వెంటనే బాంబు స్క్వాడ్ , డాగ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగాయి. కోర్టులోని ప్రతి గదిని, మూలమూలలా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. బెదిరింపు సందేశం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కోర్టుకు వచ్చిన లాయర్లు, కక్షిదారులు, ప్రజలు ఈ హఠాత్ పరిణామంతో తీవ్ర భయాందోళనలకు గురయ్యారు..

# చంద్రగ్రహణం సందర్భంగా మార్చి

# 3 న ఏడుపాయల ఆలయం మూసివేత

### మార్చి 2న అమ్మవారి పల్లకి సేవ

### ఆలయ ఈఓ వీరేశం





**విజేత,పాపన్నపేట :** చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3 మంగళవారం ఉదయం 6:00 గంటల నుండి రాత్రి వరకు ఆలయం పూర్తిగా మూసి వేయనున్నట్లు ఏడుపాయల ఆలయ ఈఓ ఎం వీరేశం తెలిపారు. మంగళవారం ఉదయం మార్చి 3న ఉదయం 5:00 గంటలకు వనదుర్గాభవాని మాత అమ్మవారికి అభిషేకం, అలంకారము తదితర సేవలను నిర్వహించి ఉదయం 06:00 గంటల నుండి ఆలయాన్ని మూసి వేయబడుతుందని తెలిపారు. మరునాడు మార్చి 4 బుధవారం ఉదయము ఆలయాన్ని శుద్ధిచేసి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అభిషేకము తదితర కార్యక్రమాలు ఉదయం 8:00 గంటల నుండి భక్తులకు తిరిగి అమ్మవారి దర్శనము కల్పిస్తామని ఈఓ వీరేశం తెలిపారు. ఆలయం మూసివేత సందర్భంగా భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పౌర్ణమి సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ మార్చి 2 న సోమవారము సాయంత్రం 6:00 గంటల ఎదావిధిగా నిర్వహించబడుతుందని ఈఓ వీరేశం వివరించారు.

# మరో ఆధ్యాత్మిక కేంద్రంగా

# గూడూరుగురుపీఠం నిలువబోతోంది!

### ట్రస్ట్ చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉండాలని సంకల్పంతో గురు పీఠం నిర్మించడం జరిగిందని, గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. అనతి కాలంలోనే నిర్మితమైన గూడూరు గురు పీఠంలో శుద్ధ నవమి గురువారం సందర్భంగా శ్రీ గురు పీఠం లోని దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజ కత్తువులు ఘనంగా వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి. అంతరం గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి పుణ్య దంపతుల సహకారంతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, జిన్నారం పెద్దగోని సూర్యం గౌడ్, లిఖిత, సురేందర్ గౌడ్, రాజేందర్ రెడ్డి, చిన్న, మరియు దత్తాత్రేయ భక్తులు సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో

# టాపర్‌గా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ సుప్రియ.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇటీవల ప్రకటించిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫలితాలలో రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నుంచి మొత్తం 7 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. అందులో తెలంగాణ మోడల్ స్కూల్, ఆరుట్లకు చెందిన నాలుగురు ఆందోజు అక్షయ్, ఉత్తరపల్లి లోకేష్, దొడ్డి గణేష్, రాత్నవత్ దత్త విద్యార్థులు విజయం సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుప్రియ, తల్లిదండ్రుల సమక్షంలో ఎంపికైన విద్యార్థులను అభినందించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రిన్సిపాల్ సుప్రియ, ఎన్ఎంఎంఎస్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూపాయలు 12,000/- స్కాలర్‌షిప్ అందిస్తుందని తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కూడా ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు అభినందించారు.

# కాగజ్ నగర్లో ఇంటర్

# పరీక్షకు ఎనిమిది మంది గైర్హాజరు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిది :** కాగజ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షకు మొత్తం 386 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 378 మంది హాజరైనట్లు పరీక్షా అధికారులు వెల్లడించారు. ఎనిమిది మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు

# హన్మకొండ కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 45మంది ఐఏఎస్ ల బదిలీలుఅందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన తాజా బదిలీ ఉత్తర్వుల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న చాహత్ బాజ్‌పాయ్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ గా నియమించారు ప్రస్తుతం ఆమె గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న స్నేహా శబరీష్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీ కావడంతో ఆ స్థానంలో చాహత్ బాజ్‌పాయ్‌ను ప్రభుత్వం నియమించింది. అదేవిధంగా, హనుమకొండ జిల్లా కలెక్టర్ బాధ్యతలతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ పదవిని అదనపు బాధ్యతలుగా కొనసాగించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది..

# ఘనంగా తాళ్ళమడలో

# శ్రీరామాలయ ధ్వజ స్తంభం ప్రతిష్టా కార్యక్రమం

### పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

### అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదానం







**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం తాళ్ళమడ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామాలయం ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ కార్యక్రమం లో తాళ్ళమడ సర్పంచ్ సిరికొండ వంశీ,ఉప సర్పంచ్ మందలపు ప్రభాకర్,నున్నా జగన్మోహన్ రావు,శాఖమూడి మధుసూదన్ రావు,వెంపాటి లక్ష్మీ నారాయణ,బాల సత్యనారాయణ,వెంపాటి జగదీశ్వరావు,మన్నేని భాస్కర్ రావు,ఏపూరి తిరుమల రావు,గద్దల శ్రీనివాసరావు,సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయుకులు ,కార్యకర్తలు, తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ పట్టణ

# సమస్యలపై జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లోని పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో అంతరాయం, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, గుంతలమయమైన రహదారుల మరమ్మతులపై జేసీకి వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాల్లో

# పాలుపంచుకునే నాయకుడు కొండల్ రెడ్డి

### కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వంటేరు కొండల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేసి కొండల్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువ నాయకుడు వంటేరు కొండల్ రెడ్డి నిరంతరం ప్రజా సేవలో ఉంటూ అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్న కొండల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ప్రజా సేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంటేరు మల్లారెడ్డి, గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ అకారం యాదగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు కాయితి రాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొండల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 10 నెలలుగా జీతాలు లేక పస్తులు ఉంటున్న 104 ఉద్యోగుల కుటుంబాలు

### జీతాలు అందక ఇబ్బంది పడుతున్న 104 సిబ్బంది కుటుంబాలు





**విజేత, దేవరకొండ :** నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 10 4 సేవలను అప్పటి ప్రభుత్వం పురుడు పోసింది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 104 వాహనాలు మరుగున పడిపోయాయి, అందులో పని చేస్తున్న ఉద్యోగులకు 10 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు దాదాపు రెండు నెలల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతూ తమ సమస్యలను ప్రిన్సిపాల్ సెక్రెటరీ విన్నవంచుకున్న లాభం లేదని తెలంగాణ 104 రాష్ట్ర ఐఎన్టియుసి విభాగం అధ్యక్షులు ఎంఎ హాది తన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ పది నెలల నుండి జీతాలు లేక కుటుంబ పోషణ నోచుకోని విధంగా మరోపక్క పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేని పరిస్థితి వారికి ఎగ్జామ్స్ ఉన్న స్కూలు యజమాన్యం ససేమిరా అంటున్నారు, ఫీజులు కట్టకుంటే పిల్లలను పరీక్షలు రాయనిస్తారో లేదో అని వనస్థాపంతో 104 ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు, ఇట్టి విషయమై ఎన్నోసార్లు అధికార చుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్న గాని మా చేతిలో ఏమీ లేదు పైనుండి బడ్జెట్ రిలీజ్ అయితేనే ఇస్తామని అధికారులు చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 104 సిబ్బందిపై కనికరించి జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# ఆర్టీసీ డ్రైవర్లకు సురక్షిత ప్రయాణం అవగాహన కార్యక్రమం





**విజేత, దేవరకొండ :** దేవరకొండ ఆర్టీసీ డిపోలో సురక్షిత ప్రయాణం అరేవ్ అలీవ్ పై గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకట్ రెడ్డి, డిపో మేనేజర్ విజయకుమారి పాల్గొని మాట్లాడారు. డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా డ్రైవింగ్ చేయాలని అన్నారు. ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా డ్రైవింగ్ లో జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని అన్నారు మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, డ్రైవింగ్లో నిర్లక్ష్యం పనికిరాదని అన్నారు. డిఎం విజయ్ కుమారి మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్లకు ఎప్పటికప్పుడు డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తూ అప్రమత్తం చేస్తామని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు నిబంధనల మేరకే నడుచుకుంటారని, అదేవిధంగా అన్ని రకాల డ్రైవర్లు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ డ్రైవర్లు పలువురు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# అతివేగంతో స్కూల్ బస్సును ఢీకొని వ్యక్తి మృతి





**విజేత,రాయికల్ :** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని ఇప్పవద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి మధు తన ద్విచక్ర వాహనాన్ని మద్యం మత్తులో అతివేగంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును బలంగా ఢీకొట్టగా సంఘటన స్థలంలోనే మధు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు దంత వైద్య శిబిరం



**విజేత : చిగురుమామిడి :** జిల్లా కలెక్టర్,పమేలా సత్పతి ఆదేశాల మేరకు గురువారం చిగురుమామిడి మండలం లోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో 6 నుండి 10 తరగతి విద్యార్థులకు దంత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా డా.రమణ రావు,డా. రాజిరెడ్డి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. దంత చికిత్స అవసరమున్న 51మంది విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రి డెంటల్ విభాగమునకు రిఫర్ చేశారు.డాక్టర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దంత పరిరక్షణకు సంబంధించిన విషయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాంబండ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం !!



**విజేత, శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని పాంబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని పాఠశాల సిబ్బంది తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గుమ్ముల రుత్విక్ వ్యవహరించగా అశ్వంత్, వరుణ్ తేజ్, సుశాంత్, తరుణ్, సారిక, రమ్య, ప్రణీత, దీక్షిత, అద్వైత, రక్షిత మరియు స్పందన ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం









### రూ. 92లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**విజేత తాండూరు :** తాండూరు నియోజకవర్గంలోని గ్రామాలను ప్రగతి బాట పట్టించేందుకు కృషి చేయడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో దాదాపు రూ.92 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. మైల్వార్ గ్రామంలో రూ.11.20 లక్షలతో ప్రహరీ గోడ, రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులు, రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే మహిళా సమైక్య భవనంకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఇస్మాయిల్ పూర్ గ్రామంలో (ఏకాంబరి దేవాలయం) రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులతో పాటు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే మహిళా సమైక్య భవనంకు శంకుస్థాపన చేశారు. దీంతో పాటు ఎక్మాయ్ గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు పనులకు, రూ.10 లక్షలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్(ఐవీఖీ) మరియు రూ.10.15 లక్షలతో ప్రభుత్వ పాఠశాల పహారి గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు ,ఎమ్మెల్యే సోదరులు బయ్యని సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్‌లు సీమా సుల్తాన ఖలీద్, పుప్పలి శశికళ మధుసూదన్, నామ్య నాయక్, వెంకటేష్ మహారాజ్, ఏఎంసీ చైర్మన్ మాధవ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, రాకేష్ మహారాజ్, సుధాకర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాము నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, వివిధ గ్రామాల నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం కమనీయం

### ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షికోత్సవం

### కనుల పండుగగా స్వామి వారి కళ్యాణం

### ప్రత్యేక అలంకారంలో శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం

### భక్తులకు అన్న ప్రసాద వితరణ





**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవములు గురువారం రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఉదయం మూలవిరాట్ కు అభిషేకం, పుణ్యావచనం,గణపతి పూజ,కలశ స్థాపన,హోమం నిర్వహించారు.అనంతరం వేద పండితులు తిగుళ్ల సనాతన సారధి మంత్రోచ్ఛనులతో ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు గీత దంపతులు,శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అట్టహాసంగా నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అన్వేష్ త్రిపాఠి,పండితులు దేశాయి రాజశేఖర్ శర్మ,శ్రీనివాస్,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,సర్పంచ్ భవాని బాలకిషన్,మురికి శ్యాంసుందర్ రావు,చకిలం పుండరీకం,బెల్దే కృష్ణమూర్తి, బేతి వెంకటరెడ్డి,బేతి కిష్టారెడ్డి,మల్లారెడ్డి,తాండా శ్రీనివాస్,సాధుల్ల గౌడ్,బెల్దె అశోక్,బెల్దె నాగేందర్,తలకొక్కుల రాములు,బెల్దె వెంకటేష్,బచ్చు ఆంజనేయులు,ఉప్పరి నర్సింగరావు,రవి,తలకొక్కుల ప్రభాకర్,బేతి భాను ప్రకాష్ రెడ్డి,ముమ్మడి దొడ్డచారి, కర్ణాకర్,బాలస్వామి,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భక్త బృందం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ

### ఇటిక్యాల ప్రజల నిరీక్షణకు తెర





**విజేత,రాయికల్ :** రాయికల్ మండలంలోని?ఇటిక్యాల గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది.గత ఏడాది కాలంగా ఇటిక్యాల గ్రామానికి కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాకపోకలు నిలిచిపోగా మాజీ సర్పంచులు మరిపెల్లి నారాయణ గౌడ్,సామల్ల లావణ్య వేణు,ప్రస్తుత సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తుల ప్రయాణ ఇబ్బందులను గుర్తించి సమస్యను కోరుట్ల డిపో మేనేజర్ దృష్టికి తీసుకొని వెళ్లి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా గురువారం నుండి బస్సు సర్వీస్ సేవలు పునరుద్ధరించారు.నాయకులు చేసిన కృషి వల్ల డిపో మేనేజర్ తీసుకున్న నిర్ణయంతో ఇటిక్యాల గ్రామానికి బస్సు రాకపోకలు తిరిగి ప్రారంభం కావడం వల్ల ఇటిక్యాల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నూతన సర్వీసు వల్ల విద్యార్థులకు,చిరు వ్యాపారులకు మరియు సామాన్య ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని గ్రామస్తులు తెలిపారు.

# రెండవ వార్డ్ లో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్

### రెండవ వార్డ్ అభివృద్ధి లక్ష్యం – కౌన్సిలర్ గోలి మమత సంతోష్

### వార్డులో సరికొత్త వెలుగులు





**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, స్థానిక కౌన్సిలర్ గోలి మమత సంతోష్ తో కలిసి పర్యటించారు వార్డులో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు, వార్డు అభివృద్ధి కోసం ప్రణాళిక రచిస్తున్నట్టు వారు తెలిపారు, ఈ సందర్భంగా కౌన్సిలర్ గోలి మమతా సంతోష్ మాట్లాడుతూ మజీద్ ఏరియాలో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే డ్రైనేజ్ సమస్య వంటి చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ రాబోయే రోజుల్లో వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్, సిరాజ్, శంషుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కె ఎల్ ఆర్ సహకారంతో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన

### బాచుపల్లి సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారముతో బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగందర్ రెడ్డి ఆధ్వర్యంలో కత్తుల నర్సిమ్మ కి సీఎం రిలీఫ్ పండ్ చెక్ ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా, నా దృష్టికి తీసుకువస్తే నేను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని , ముఖ్యంగా ఆరోగ్య విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించదని, గ్రామంలో ఏ లాంటి సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చని సర్పంచ్ సబిత యుగంధర్ రెడ్డి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్స్ సిచ్ కృష్ణ, ఏ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వై రాఘవేందర్, ఎం శ్రీశైలం, కె వెంటేష్, ఇ శెంకరయ్య, ఏ నవీన్ గౌడ్, పి మహేందర్, కె రాజశేఖర్, ఏ నగేష్, గౌడ్ పి భాస్కర్, ఏ లక్ష్మణ్, కె శ్రీశైలం, గ్రామ పెద్దలు పి నారాయణ, ఏ రామచంద్రయ్య, డి లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొనరు,

# శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి

## ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న టిపిసిసి దేప భాస్కర్ రెడ్డి





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి 65 డివిజన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ట టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.నూతన పాలక మండలి సభ్యులు స్వామివారి సేవలో తరిస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామంలోని పురాతన ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.పాలక మండలి సభ్యులు ఆదిళ్ల సుజాత జంగయ్య (చైర్మన్) ,ఆదిళ్ల నరేందర్,పాలపు రాములు,వరికుప్పల శివకృష్ణ ,పాత్లావత్ శాంతి లింబియా ఈ కార్యక్రమంలో అధికారులు ఈఓ – ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్, నవీన్ గౌడ్, నంది ఈశ్వర్,లక్ష్మీనారాయణ,రవి నాయక్ ప్రసాద్ నాయక్, సోమిని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ముదిమాణిక్యం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో చెవి,ముక్కు, గొంతు,పిల్లల డాక్టర్, గుండె,ఇసిజి, ఆర్తో కు సంబదించిన స్పెషలిస్ట్ డాక్టర్స్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.210 మందికీ వైద్య పరీక్షలు చేసినట్టు వారు తెలిపారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డా.శివగ్ని జైశ్వల్, శివనిరెడ్డి,అరవింద్,ఎఎన్ఎం హేమలత,స్వాతి, రాణి,మంజుల,ఆశా వర్కర్స్ పుష్ప లత, సునీత,రాజేశ్వరి, ఉపసర్పంచ్ పూదరి పర్శరాములు వార్డు సభ్యులు పోతరాజు

# ఆత్మకూరులో మున్సిపల్ అభివృద్ధి సమీక్ష

## మంత్రి వాకిటి శ్రీహరి




**విజేత,రేవల్లి వనపర్తి ప్రతినిధి :** మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీలో గురువారం అభివృద్ధి పై సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసులు, పాడి పరిశ్రమ, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధ్యక్షత వహించారు. శానిటేషన్, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. "రాజకీయాలు ఎన్నికల వరకే, పట్టణ అభివృద్ధికి రాజకీయాలు వద్దు. అన్ని వార్డులు సమానం" అని స్పష్టం చేశారు. అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని, వారంవారం అప్‌డేట్స్ తీసుకుంటానని చెప్పారు. జూరాల వంతెన పూర్తయితే రవాణా, ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో చైర్‌పర్సన్ నాగమణి, వైస్ చైర్‌పర్సన్ శ్రీనివాసులు, అడిషనల్ కలెక్టర్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# అసలు కీటో డైట్ అంటే ఏమిటి..? దీన్ని ఎలా పాటించాలి..? దీంతో కలిగే లాభాలు ఏమిటి..?



ఆరోగ్యంగా ఉండడం కోసం చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు వ్యాయామం చేస్తే కొందరు డైట్ పాటిస్తారు. ఇంకొందరు రోజూ పలు ఆహారాలను లేదా పానీయాలను తీసుకుంటుంటారు. కొందరు డైటిషియన్ లేదా న్యూట్రిషియన్ సలహా మేరకు జీవనశైలిని మార్చుకుంటారు. అయితే ఇవన్నీ ఉపయోగకరమైనవే. అయినప్పటికీ ఆరోగ్యంగా ఉండేందుకు డైట్ చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. సరైన డైట్‌ను పాటిస్తేనే మనకు పోషకాలు సరిగ్గా లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. రోగాల నుంచి బయట పడవచ్చు. అయితే చాలా మంది కీటో డైట్ గురించి వినే ఉంటారు. కానీ అసలు కీటో డైట్ అంటే ఏమిటి.. దీన్ని ఎలా పాటించాలి..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అన్న విషయాలపై చాలా మందికి సరైన అవగాహన లేదు. ఈ క్రమంలోనే వైద్యులు, పోషకాహార నిపుణులు కీటో డైట్ గురించి పలు విషయాలను తెలియజేస్తున్నారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కీటోజెనిక్ డైట్ అంటే..**

మన శరీరం పనిచేసేందుకు గ్లూకోజ్ అవసరం అవుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. గ్లూకోజ్ మన శరీరానికి ప్రధాన శక్తి వనరు. అయితే గ్లూకోజ్ తగినంతగా లేకపోతే మన శరీరం కొవ్వును ఇంధనంగా వాడుకుంటుంది. కానీ ఈ సమయంలో విపరీతంగా ఆకలి అవుతుంది. దీంతో మనం ఆహారం తీసుకుంటాం. తద్వారా అందులో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్‌గా మారుతాయి. తిరిగి యథావిధిగా మన శరీరానికి గ్లూకోజ్ లభిస్తుంది. అయితే శరీరం కేవలం కొవ్వును మాత్రమే ఇంధనంగా వాడుకునేలా చేసే ప్రక్రియనే కీటోజెనిక్ డైట్ అంటారు. ఈ డైట్‌లో భాగంగా మనం తినే ఆహారాల వల్ల శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగకూడదు. కానీ మనం ఆహారం తినాల్సి ఉంటుంది. వాటి వల్ల గ్లూకోజ్ పెరగకుండా చూడాలి. దీంతో శరీరం కొవ్వును ఇంధనంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు నిల్వలు ఖర్చవుతాయి. ఇది మనకు మేలు చేస్తుంది. ఇది కీటో డైట్‌లో ముఖ్య భాగం అని చెప్పవచ్చు. ఇలా కీటోడైట్‌ను పాటించాల్సి ఉంటుంది.

**వీటిని తినాలి..**

అయితే కీటోడైట్‌ను పాటించాలంటే మన శరీరానికి గ్లూకోజ్ లభించకూడదు. కనుక కొవ్వులు లేదా ప్రోటీన్లు ఉండే ఆహారాలనే తినాల్సి ఉంటుంది.

# రైతులు అధైర్య పడవద్దు

## జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





**విజేత,రాయికల్ :** అకాల వర్షాలకు రైతులు అధైర్య పడవద్దు పంట నష్టం రైతులకు నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండల రామాజీపేట్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా :సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యేడా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దు ,అకాల వర్షాలకు 650 ఎకరాలలో పంట నష్టం జరిగిన వెంటనే జిల్లా,మండల స్థాయి వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారుల తో రైతులతో మాట్లాడడం జరిగిందని,పంట నష్టాన్ని అంచనా వేయటం జరిగిందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోమాట్లాడడం జరిగింది. రైతులు నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,వ్యవసాయ యంత్రాల పంపిణీ లో పంట నష్టపోయిన రైతులకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దేశంలో ఎక్కడాలేని విధంగా ఏకకాలంలో 21 వేలరూ.ల. కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడం జరిగిందని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఆకాల వర్షాలకు దెబ్బతినడం చాలా బాధాకరం అన్నారు. జిల్లా కలెక్టర్ కు ఇప్పటికే పంట నష్ట రిపోర్ట్ పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వం పంట నష్ట పరిహార చర్యలు చేపడుతుందని, ధైర్యంగా ఉండాలని రైతులను కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పంట నష్టపోయిన రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించాము.ప్రభుత్వం ఆర్థికలోటు ఉన్న అభివృద్ధిసంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు,మండల నాయకులు కోల శ్రీనివాస్,ఏనుగు మల్లారెడ్డి,సురేందర్ నాయక్, ఉప సర్పంచ్ సుధీర్రెడ్డి ,వార్డు సభ్యులు నారాయణ, భరత్ రెడ్డి,విజయ్,నర్సా రెడ్డి,నాయకులు బేతి మోహన్ రెడ్డి, బేతిమల్లారెడ్డి,ఎ.ఓ. ముక్తేశ్వర్,అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గ ని కీ జిహెచ్ఎంసి డివిజన్లకు ప్రత్యేక ప్యాకేజీ

## హామీ ఇచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

## కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం విలీన మున్సిపాలిటీల సమస్యలను డిప్యూటీ సీఎంకు వివరించిన లక్ష్మారెడ్డి, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు, భూ సమస్యలను భట్టి కి వివరించిన కె.ఎల్.ఆర్ జి హెచ్ ఎం సి లో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,కి హామీ ఇచ్చారు, కె.ఎల్.ఆర్ నివాసానికి నర్సింగ్ వచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి కి విలీన పురపాలకల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేకంగా వివరించారు, ఇంటి పన్నులు సైతం ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు, డ్రైనేజీ, నాలాలు, రోడ్లు, విద్యుత్, వాటర్, భూ సమస్యలను డివిజన్ల వారీగా ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,హైదరాబాద్ లో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు స్పెషల్ ప్యాకేజీ ఇచ్చేలా విక్రమార్కని లక్ష్మారెడ్డిఒప్పించారు,ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున స్పెషల్ ఫండ్స్, కోట్ల రూపాయల నిధులు, ఆరు గ్యారెంటీల అమలు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇంటింటికి ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సీఎంఆర్ఎఫ్, రూ.500 గ్యాస్ సిలిండర్ సహా అన్నదాతలకు అనేక సంక్షేమ పథకాలు ప్రజాపాలనలో అమలు చేస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు,గత బీఆర్ఎస్ పాలనలో ధరణితో సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# బెల్లంపల్లి,నియోజకవర్గంలో అభివృద్ధి జోరు

## కోట్ల రూపాయల పనులకు శ్రీకారం ఎమ్మెల్యే గడ్డం వినోద్,



**విజిత బెల్లంపల్లి :** అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాసిపేట మండలంలోని తాటిగూడ గ్రామపంచాయతీలో ఇరవై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. అదేవిధంగా కాసిపేట మండలంలోని కల్లంగూడలో ప్రజా నిర్మాణ శాఖ రహదారి నుంచి గ్రామం వరకు ఒక కోటి ముప్పై తొమ్మిది లక్షల రూపాయలతో నిర్మించనున్న దృఢ రహదారి పనులకు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టారు. రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.ప్రాంతీయ రహదారి నుంచి కొత్త తిరుమలపూర్ వరకు ఒక కోటి నలభై మూడు లక్షల రూపాయలతో నిర్మించనున్న మరో దృఢ రహదారి పనులకు కూడా శంకుస్థాపన చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాసిపేట మండలంలోని మద్దిమాడ గ్రామపంచాయతీలో ఇరవై లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని కూడా ప్రారంభించారు. గ్రామాల్లో రహదారులు, భవనాలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన సంకల్పమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచులకు అభినందనలు తెలియజేస్తూ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచులు, సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల కల నెరవేరేనా బెల్లంపల్లి, ప్రజల చిరకాల కోరిక తీరేనా



**విజిత బెల్లంపల్లి :** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థుల యువకుల పోరాట ఫలితంగా 1993లో అప్పటి ప్రభుత్వం బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని గుర్తుచేశారు. సింగరేణి ప్రాంతం కావడంతో ఈ కళాశాలలో మైనింగ్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ తదితర కోర్సులను ప్రారంభించి ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు అభ్యసిస్తూ ఉత్తీర్ణులవుతున్నారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా 2026--27 విద్యా సంవత్సరానికి ఆటోమేషన్ అండ్ రోబోటిక్ కోర్సును రూ.6 కోట్లతో అధునాతన ల్యాబ్ సౌకర్యాలతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది సంతోషకరమైన పరిణామమని అన్నారు. అయితే కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం మాత్రమే కాకుండా కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని ఇక్కడి ప్రజలు, విద్యార్థులు ఎన్నాళ్లుగానో కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు హామీలు ఇస్తున్నప్పటికీ అమలు మాత్రం జరగలేదని విమర్శించారు. ఇప్పటికీ పాలిటెక్నిక్ స్థాయిలోనే కొనసాగడం వల్ల పేద విద్యార్థులు కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ చదివే పరిస్థితి లేక సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ప్రభుత్వం తొమ్మిది పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేసినప్పటికీ బెల్లంపల్లి పేరు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలతో బంతాట బూమరాంగ్



బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశంలో మొత్తానికి సర్కార్ వారి సరదా తీరింది. మనసులో నిత్యం ఏదైనా తలిస్తే పైనుంచి దేవతలు దాన్నే తథాస్తు అంటారని పెద్దలు అంటూ ఉంటారు. అదేవిధంగా బీసీలపై రేవంత్ సర్కార్ మనసులో ఏం పెట్టుకొని రిజర్వేషన్ల పెంపుపై కసరత్తు చేసిందో, అదే నిజమైంది. వాస్తవానికి 20 నెలలుగా కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో వేస్తున్న కుప్పిగంతులను చూసి చాలామంది బీసీలు క్షేత్రస్థాయిలో ఆశలు పెట్టుకున్నారు. దశాబ్ద కాలంగా తెలంగాణ ఆర్థికవ్యవస్థ పునాదిలో జరిగిన మౌలికమైన మార్పుల వల్ల గ్రామీణ సమాజంలో పలువర్గాల ఆకాంక్షల్లో కూడా గతానికి భిన్నమైన నూతనత్వం వచ్చింది. అందులో భాగంగానే రాజకీయాల్లో క్రియాశీలక భాగస్వామ్యాన్ని, అధికారిక పదవుల్లో వాటాను అందిపుచ్చుకోవాలనే చలనశీలత కూడా ఇతర వర్గాలతో పాటు బీసీ సామాజిక వర్గాల్లోనూ బాగా బలపడింది. రాష్ట్ర సామాజిక వ్యవస్థ ఆలోచనల్లో జడత్వానికి చిల్లులు పడి, యథాతథ స్థితి నుంచి కొంతైనా ముందుకు పాకాలనే పెనుగులాట బలహీనవర్గాలతో పాటు అన్ని సామాజిక వర్గాల్లోనూ స్పష్టంగా కనపడుతున్నది. ఏడు దశాబ్దాల కాలంలో కంటే కొంత భిన్నంగా కదులుతున్న గ్రామీణ తెలంగాణ ధోరణిలో సంభవించిన నూతన దృక్పథం వల్ల పల్లె రాజకీయాల్లోనూ ప్రాతినిధ్య పట్టుదల కోసం అందరూ పరుగులు తీస్తున్నారు. ఈ భావోద్వేగాలతోనే రేవంత్ ప్రభుత్వం చెలగాటమాడి చేతులు కాల్చుకున్నది. విపక్షంలో ఉన్న సందర్భాల్లో అనేక విధాలైన హామీలను రాజకీయ పార్టీలు ఇవ్వడం సహజంగా జరిగేదే. కానీ, రెండేండ్ల కిందట జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హామీల చుట్టూ ప్రచారాన్నే కాదు గ్యారెంటీనీ ఇంటింటికీ ఇచ్చింది. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో ఆడుతున్న నాటకాలకు, బీసీ రిజర్వేషన్ల పెంపు హామీ చుట్టూ చేస్తున్న విన్యాసాలకు మధ్య ఉద్వేగపూరితమైన వ్యత్యాసం ఉన్నది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశం 50 శాతం పైగా ప్రజల తాజా భావోద్వేగాలతో పాటు బీసీయేతర సామాజికవర్గాల ఆలోచనలపైన సైతం తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను రేవంత్ సర్కార్ సామాజిక దృష్టికోణంతో పరిష్కార ప్రయత్నంగా ముందుకు తీసుకెళ్లకుండా, అలవాటైన కురచ బుద్ధితో రాజకీయ లబ్ధి కోసమే సాగదీసి వివాదాస్పదం చేసేసింది. దీనివల్ల రిజర్వేషన్ల అమలు సంక్లిష్టంగా మారి సామాజిక సామరస్యానికి సవాల్‌గా మారింది. దేశంలో ఇంతలా సంకుచితంగా, అవివేకంగా, అహంకార ధోరణితో సున్నితమైన రిజర్వేషన్ల అంశంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన దిక్కుమాలిన సర్కార్ మరేదీ ఉండదేమో?

హైకోర్టు స్టే ఇవ్వడానికి ముందురోజు వరకు రాష్ట్ర సర్కారు లేడికి లేచిందే పరుగన్నట్టుగా గ్రామాల్లో, మండల, జిల్లా కేంద్రాల్లో అధికారుల ద్వారా చేసిన హంగామా, స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం పూరిస్తూ ఊరూరా హస్తం పార్టీ నేతలు చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. దీంతో నిజంగానే ఎన్నికలు వస్తాయేమోనని నమ్మిన చాలామంది ద్వితీయ శ్రేణి నాయకులు విచిత్రమైన మానసిక భావోద్వేగ స్థితిలోకి వెళ్లిపోయారు. ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానానికి తలపడాలని తపన పడుతున్న నాకు తెలిసిన ఒక నాయకుడికి కోర్టు స్టే ఇస్తుందని చెప్పినా నమ్మకుండా తన భూమి డాక్యుమెంట్లతో అప్పు కోసం ఆసాముల చుట్టూ చక్కర్లు కొట్టాడు. మానవ సమాజ పరిణామక్రమమే అవకాశాల వెతుకులాటలో విస్తరించింది. మనిషి ఆశాజీవి. అంతేకాదు, అవకాశాలకు సుదీర్ఘకాలం దూరంగా మెలిగిన వర్గాలకు అందుబాటులో ఏదైనా ఉందనితోస్తే వేగంగా అందిపుచ్చుకోవడానికి ఆరాటపడటం సహజ మానసికస్థితినే కదా..! కానీ, చివరికి నమ్మిన బీసీలే కాదు, ఎన్నికల కలలు కన్న వర్గాలన్నీ ఉసూరుమన్నాయి. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా గ్రామాల్లో గందరగోళమే తప్ప అన్నివర్గాల ప్రజల ఇష్టపూర్వక భాగస్వామ్యం మాత్రం ఉండకపోవచ్చు. సర్కారే మరుగుజ్జు మానసిక స్థితిలో ఉంటే సకలజనులను ఎలా సమస్యల వలయంలో పడేస్తుందో రేవంత్ ప్రభుత్వం నిరూపించింది. తాజాగా నమ్మిన బలహీన వర్గాల పరిస్థితి తెలంగాణ కవి చెరబండరాజు 'తీసుకున్న ఓట్లన్నీ మావి.. తీరా మా బతుకే ఎండమావి' అని తన కవిత్వంలో అన్నట్టుగా మారింది. అయితే, ఇలా అన్నివర్గాల ఆవేదనకు కారణమెవ్వరంటే కసాయిని నమ్మిన గొర్రెల సామెతే సమాధానంగా స్ఫురిస్తుంది కదా? విపక్షంలో ఉన్నప్పుడే చాలా స్పష్టంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు అడిగిన వారిని ఉరి తీయాలని డిమాండ్ చేసిన రేవంత్ లాంటి పాలకుడు బీసీల రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చిత్తశుద్ధితో చేస్తాడని నమ్మడమూ మూర?త్వమే కదా? అసలు రాష్ట్రంలోనే కాదు, భారతదేశ సామాజిక చరిత్రను యథాతథస్థితిలో ఉంచడానికో లేక వీలైతే వెనక్కి నడిపించడానికో కాంగ్రెస్ పార్టీ తన సర్వశక్తులూ ధారపోస్తుంది కానీ, పురోగతి కోసం ఒక్క చెమట బొట్టు కూడా ఖర్చుచేయదు. అందుకే, నెహ్రూ మంత్రిమండలి నుంచి అంబేద్కర్ బయటకొస్తూ బలహీనులకు సాధికారత ఇవ్వకపోయినా నష్టం లేదు కానీ, వారిని నిత్యం సమస్యల సంకెళ్లతో బంధించి ఉంచాలనే ప్రయత్నమే దారుణమనీ, అదే విధానంగా ఉన్న కాంగ్రెస్ దేశానికి పెద్ద ప్రమాదం అని పూర్తిగా విశ్వసించే రాజీనామా చేస్తున్నానని అన్నారు. అలాంటి కాంగ్రెస్‌ను తమిళనాడు వలె వదిలించుకోవాలే కానీ, తగిలించుకొని తెలంగాణ నిత్యం తన్నించుకుంటుండటమే ఆవేదనాభరితం. ఏదేమైనా బీసీ రిజర్వేషన్ల పెంపు కసరత్తు విధానంలో అధ్వాన్నంగా వ్యవహరించడమే కాకుండా బీఆర్ఎస్‌నూ బద్నాం చేసే ఎత్తులేసిన రేవంత్ సర్కార్ తీరా తానే బొక్కబోర్లా పడ్డది.

వాస్తవానికి 2011లో సేకరించిన జనాభా లెక్కల్లో బీసీల వివరాలు కూడా సేకరించాలని నాడే భారతదేశ సంక్షేమ మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి పీఎస్ కృష్ణన్ అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి చిదంబరంకు లేఖ రాశారు. ఆరు దశాబ్దాల పాటు ఏమార్చినా, కనీసం 2011 జనాభా లెక్కల్లోనైనా యూపీఏ సర్కార్ పీ ఎస్ కృష్ణన్‌తో పాటు దేశ బీసీ సంఘాల డిమాండ్‌ను ఆలకించి ఉంటే, గడిచిన దశాబ్దన్నరలో అనేక సామాజిక సమస్యలకు రాజ్యాంగబద్ధ పరిష్కారం సాకారమయ్యేది. కానీ, నక్కకు నెమలి నైజం ఎలా ఎప్పటికీ అలవడదో కాంగ్రెస్ పార్టీకి కూడా వాస్తవ ప్రజా డిమాండ్లను అర్థం చేసుకునే గుణం రానేరాదని ఆనాడే తేలిపోయింది. కార్యక్రమ సమగ్రత స్వభావం దెబ్బతింటుందనే సాకుతో బీసీల వివరాల సేకరణకు నిరాకరించారు. ఎస్సీ, ఎస్టీ కాలమ్ ప్రక్కన ఎస్.ఈ.బీసీ కాలమ్ చేర్చినంత మాత్రాన జనాభా లెక్కల సేకరణ సమగ్రత స్వభావం ఎలా దెబ్బతింటుందో చిదంబరమే సెలవివ్వాలి. నెహ్రూ హయాం నుంచి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు శాసించిన యూపీఏ ప్రభుత్వం దాకా ప్రజలు డిమాండ్లన్నింటినీ దారిలో దానయ్యల ఆర్తనాదాలుగా వదిలేసింది కాంగ్రెస్ అధిష్ఠానం. తీరా నిండా మునిగాక కమ్యూనిస్టు పార్టీల చారిత్రక తప్పిదం తీర్మానాల వలెనే అహ్మదాబాద్‌లో ఏప్రిల్ నెలలో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రాహుల్‌గాంధీ బీసీల విషయంలో పట్టించుకోవాల్సినంతగా పట్టించుకోకపోవడం పొరపాటే అనడం హాస్యాస్పదం కాదా? పోనీ ఇప్పటికైనా రేవంత్ సర్కార్ కుట్రలను సరిచేసే పెద్దరికాన్నైనా రాహుల్ గాంధీ ప్రదర్శిస్తున్నారా అంటే సమాధానం శూన్యమే.

# తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. మార్చి 1 నుంచి స్టార్ట్.. రూట్ ఇదే..




ఏపీ, తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. తమిళనాడులోని నాగర్‌కోయిల్ నుంచి హైదరాబాద్‌లోని చర్లపల్లి వరకు సర్వీసులు అందించనున్న అమృత్ భారత్ ట్రైన్‌ను ప్రధాని మోదీ మార్చి 1న ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలు.. తెలుగు రాష్ట్రాలకు ప్రజలకు రైల్వేశాఖ మరో గుడ్ న్యూస్ అందించింది. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందుబాటులోకి రానుంది. మార్చి 1వ తేదీన తమిళనాడులోని మధురై వేదికగా నాలుగు కొత్త రైలు సర్వీసులను ప్రధాని మోదీ పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ముహూర్తం ఫిక్స్ అయింది. మంగళూరు సెంట్రల్-రామేశ్వరం-మంగళూరు సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, తాంబరం- మంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, కోయంబత్తూర్-ధనాబాద్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు నాగర్‌కోయిల్-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోదీ ప్రారంభించనున్నారు.

### కొత్త స్టేషన్లు ప్రారంభం

అలాగే దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కొత్తగా అభివృద్ధి చేసిన 8 స్టేషన్లను మోదీ మార్చి 1వ తేదీన మధురై నుంచి జాతికి అంకితం చేయనున్నారు. త్వరలో తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు నుంచి ఈ రైళ్లను మోదీ ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ రైళ్ల టైం షెడ్యూల్, రూట్, ఏయే స్టేషన్లలో ఆగుతాయనే దానిపై రైల్వేశాఖ ఇంకా వివరాలు వెల్లడించలేదు. త్వరలోనే వాటికి సంబంధించిన పూర్తి వివరాలను రైల్వేశాఖ ప్రకటించే అవకాశముంది. తాంబరం-మంగళూరు ~ాదీ ఎక్స్‌ప్రెస్ మంగళూరు జంక్షన్ నుండి వారానికోసారి సర్వీసులు అందించనుంది.

### చర్లపల్లి నుంచి అమృత్ భారత్

గత నెల జనవరి 27వ తేదీన చర్లపల్లి-తిరువనంతపురం నార్త్ వీక్లీ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ రైలు తెలంగాణ, ఏపీ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతుంది. మంగళవారం ఉదయం 7.15 గంటలకు చర్లపల్లి నుంచి బయల్దేరుతుంది. తర్వాతి రోజు 14.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. నల్లగొండ, మిర్యాలగూడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, చెన్నై ఎగ్మోర్, తిరుచీ, మధురై, కొల్లం స్టేషన్లలో ఇది ఆగుతుంది. ఇందులో నాన్ ఏసీ స్లీపర్, జనరల్, ప్యాంట్రీ కార్ కోచ్‌లు ఉన్నాయి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల మీదుగా పలు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తోండగా.. ఇప్పుడు మరో ట్రైన్ ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.

# సమ్మర్ వేళ ప్రజలకు షాక్.. మరింత ఖరీదు కానున్న ఏసీలు.. ఒకేసారి ఎంత పెరుగుతాయంటే..?



సమ్మర్ వచ్చేస్తుంది. ఇప్పటినుంచే ఎండ ప్రభావం మొదలైంది. పగటిపూట ఉష్ణోగ్రతల్లో కాస్త పెరుగుదల నమోదవుతోంది. ఏప్రిల్ నుంచి ఎండలు దంచికొట్టనున్నాయి. ఈ క్రమంలో ఏసీల వినియోగం పెరగనుండగా.. వీటి ధరలు కూడా భారీగా పెరగనన్నాయి. ఇందుకు కారణాలు ఏంటి అనే విషయాలు ఇందులో చూద్దాం. ఎండాకాలం మొదలైపోయింది. పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. ఎండ ప్రభావం కూడా ఎక్కువగా ఉండటంతో పాటు ఉక్కబోత కూడా మొదలవుతోంది. సమ్మర్ వచ్చేస్తుండటంతో ఏసీల వినియోగం ఇళ్లల్లో పెరగనుంది. ఇక ఉక్కబోత, ఎండ వేడి నుంచి తప్పించుకునేందుకు ఏసీలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపించనున్నారు. దీంతో సమ్మర్‌లో ఏసీల విక్రయాలు భారీగా పెరుగుతూనే ఉంటాయి. ఎండాకాలం వచ్చిందంటే చాలు.. ఏసీల సేల్స్ ఒక్కసారిగా పెరుగుతూ ఉంటాయి. ఎండాకాలం మొదలవ్వడంతో ఇప్పటినుంచే ఇంట్లోకి ఏసీని కొనుగోలు చేసేందుకు చాలామంది ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఇలాంటివారికి షాక్ తగలనుంది. ఏసీల ధరలు భారీగా పెరగనన్నాయని తెలుస్తోంది.

**ఎంత పెరుగుతాయంటే..?**

ఏసీల ధరలు 15 శాతం పెరిగే అవకాశాలున్నాయి. దీనికి కారణం ఏసీల తయారీకి ఉపయోగించే వస్తువుల ధరలు పెరగడమే. ఏసీల తయారీకి వినియోగించే రాగి, అల్యూమినియం ఖర్చులు భారీగా పెరిగాయి.అంతేకాకుండా ఇతర మెటీరియల్ ఖర్చులు కూడా పెరిగాయి. దీంతో ఏసీల ధరలను పెంచేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 5 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెరగనున్నట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మెటీరియల్ ఖర్చులు, సామర్థ్య ప్రమాణాలు పెరుగుతుండటంతో ధరలను పెంచాల్సి వస్తోందని తయారీ కంపెనీలు చెబుతున్నాయి. త్వరలోనే ఏసీ ధరలు పెరుగుతాయని అంటున్నారు. ఈ ఎండాకాలం సీజన్‌లోనే పెంచిన ధరలు అమల్లోకి రానున్నాయి. దీంతో ఏసీ కొనాలంటే మరింత ఖరీదు కానుంది.

**పెరగనున్న డిమాండ్**

ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఎండలు విపరీతంగా ఉంటాయి. దీని వల్ల ఇళ్లు, ఆఫీసుల్లో ఏసీలు, ఫ్యాన్లు, డెజర్ట్ కూలర్లు వంటి వాడకం ఎక్కువగా ఉంటుంది. దీంతో వల్ల వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ డిమాండ్ కారణంగా వాటి ధరలు పెరగనున్నాయి. కాగా వేసవి కాలం వస్తుండటంతో కంపెనీలు అప్‌గ్రేడ్ వెర్షన్ ఏసీలు, కూలర్లను మార్కెట్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. టాటా గ్రూప్‌కు చెందిన వోల్టాస్ ఏసీ ఎనేబుల్డ్ వెర్టిస్ స్ప్లిట్ ఏసీ సిరీస్‌ను మార్కెట్లోకి తీసుకురానుంది. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఇది పనిచేస్తుంది. అంటే రిమోట్‌లో టెంపరేచర్‌ను మనం సెట్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఉన్న వాస్తవ గది టెంపరేచర్ ఆధారంగా అదే ఆటోమేటిక్‌గా సెట్ చేస్తూ ఉంటుంది. దీని వల్ల ప్రతీసారి వినియోగదారులు పెంచుకోవడం లేదా తగ్గించుకోవడం లాంటివి చేయాల్సిన పని తప్పుతుంది. దీని వల్ల కరెంట్ కూడా ఆదా అవుతుంది. అలాగే మిగతా కంపెనీలు కూడా ఏఐ ఆధారిత సిస్టమ్ ఆధారంగా పనిచేసే ఏసీలను లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

# వెబ్‌సైట్ వచ్చేసిందోచ్.. ఉద్యోగులు, పెన్షనర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్!




8వ కేంద్ర వేతన సంఘం (జూజ) వెబ్‌సైట్ ప్రారంభంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియ మొదలైంది. జీతాల పెంపు, భత్యాలు, పెన్షన్ మెరుగుదలలపై ఉద్యోగుల్లో ఆశలు నెలకొన్నాయి. వెబ్‌సైట్‌లో కమిషన్ కూర్పు, బాధ్యతలు వివరించారు. వాటాదారుల నుంచి సూచనలు, అభిప్రాయాలు (వీఎ+శీజ పోర్టల్ ద్వారా) ఆహ్వానించారు. భారత ప్రభుత్వం 8వ కేంద్ర వేతన సంఘం (జూజ) అధికారిక వెబ్‌సైట్ ప్రారంభించడంతో వేతన సవరణ ప్రక్రియ అధికారికంగా మొదలైంది. ఈ పరిణామంతో జీతాల పెంపు, భత్యాల మార్పులు, పెన్షన్ మెరుగుదలలపై ఆశలు పెట్టుకున్న లక్షలాది మంది ఉద్యోగుల్లో ఉత్సాహం నెలకొంది. వెబ్‌సైట్ ప్రారంభం ద్వారా కమిషన్ సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభ దశలోకి ప్రవేశించినట్లు స్పష్టమైంది. ఇప్పటికే కమిషన్‌కు ఢిల్లీలో కార్యాలయ స్థలం కేటాయించగా, ఇప్పుడు ఆన్‌లైన్ వేదిక యాక్టివ్ కావడంతో వేతన సంస్కరణలపై చర్చలు వేగం పుంజుకునే అవకాశముంది. ఈ వెబ్‌సైట్‌లో కమిషన్ కూర్పు, పాత్రలు, బాధ్యతలు వంటి కీలక వివరాలు అందుబాటులో ఉంచారు. 8వ వేతన సంఘానికి జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్ అధ్యక్షత వహిస్తున్నారు. ప్రొఫెసర్ పులక్ ఘోష్ పార్ట్‌టైమ్ సభ్యునిగా ఉండగా, పంకజ్ జైన్ సభ్య-కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ కింద సిబ్బంది ప్రతినిధులతో సంప్రదింపుల తర్వాత కమిషన్ నిబంధనలు (శీ=) ఖరారు చేసినట్లు వెబ్‌సైట్ వెల్లడించింది. వెబ్‌సైట్‌లో ముఖ్య ఆకర్షణల్లో ఒకటి పే కమిషన్ రిపోజిటరీ. దీని ద్వారా వినియోగదారులు 6వ, 7వ వేతన సంఘాల నివేదికలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం పొందుతున్నారు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్లు, పరిశోధకులు గత సిఫార్సులు పరిశీలించి వేతన నిర్మాణ పరిణామం అర్థం చేసుకునే వీలుంటుంది. ఇదిలా ఉండగా, కమిషన్ పరిపాలనా వ్యవస్థ బలోపేతం చేసే దిశగా వివిధ పోస్టుల ఖాళీలకు సంబంధించిన సర్క్యులర్‌లు కూడా వెబ్‌సైట్‌లో ఉంచారు. ఇది కమిషన్ పనితీరు పూర్తి స్థాయిలో ప్రారంభానికి సిద్ధమవుతోందని సంకేతాలు ఇస్తోంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, మంత్రిత్వ శాఖలు, ఇతర వాటాదారుల నుంచి సూచనలు కమిషన్ చురుకుగా ఆహ్వానిస్తోంది. ఈ ప్రక్రియ పారదర్శకంగా చేయడానికి వీఎ+శీజ పోర్టల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అన్ని అభిప్రాయాలు ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాల్సి ఉండగా, ఆఫ్‌లైన్ సమర్పణలు స్వీకరించబోమని స్పష్టం చేసింది. స్పందనలు గోప్యంగా ఉంచుతామని అధికారులు హామీ ఇచ్చారు. అదనంగా, జీతాలు, భత్యాలు, పెన్షన్‌లపై అభిప్రాయాలు సేకరించేందుకు 18 ప్రశ్నలతో కూడిన నిర్మాణాత్మక ప్రశ్నాపత్రం కూడా విడుదల చేశారు. ఈ ప్రశ్నాపత్రానికి ప్రతిస్పందనలు సమర్పించేందుకు చివరి తేదీగా మార్చి 16, 2026 నిర్ణయించారు. మొత్తంగా చూస్తే 8వ కేంద్ర వేతన సంఘం వెబ్‌సైట్ ప్రారంభం వేతన సవరణ ప్రక్రియలో కీలక మైలురాయిగా భావిస్తున్నారు. తుది సిఫార్సులు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆదాయం, పదవీ విరమణ ప్రయోజనాలపై గణనీయ ప్రభావం చూపనున్నాయి.

# ఎగబడి కొంటున్నారట.. దేశంలో ఈ బైక్ అమ్మకాలలో టాప్.. 5 బెస్ట్ సెల్లింగ్ బైక్స్ ఇవే!




దీవర్ ~ావశ్రీశ్రీఅఅస్త్ర దీఱఎవం: ఆటో మొబైల్ రంగంలో మార్కెట్‌ను షేక్ చేస్తోంది. ఈ బైక్ అమ్మకాలలో దేశంలోనే టాప్ గేర్‌లో నడుస్తోంది. అన్ని బైక్‌లను వెనక్కి నెట్టి ముందంజలో దూసుకుపోతోంది. బ్రేకులు వేయకుండానే పరుగులు పెడుతోంది. అయితే దేశంలో టాప్ సెల్లింగ్ బైక్‌లగురించి తెలుసుకుందాం.. ద్విచక్ర వాహన విభాగం గత నెలలో జనవరి 2026 నెలలో బలమైన వృద్ధిని సాధించింది. టాప్ 10 మోడళ్ల మొత్తం అమ్మకాలు మొత్తం 902,096 యూనిట్లు. గత సంవత్సరం జనవరిలో అమ్ముడైన 750,060 యూనిట్ల నుండి 20.27 శాతం ఎక్కువ. కమ్యూటర్ విభాగంలో బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తూ ఈ సంవత్సరం చాలా మోడళ్లు బాగా అమ్ముడయ్యాయని నివేదికలు చెబుతున్నాయి.

ఈ బైక్ అత్యధికంగా అమ్మకాలు:

వెలువడిన గణాంకాల ప్రకారం.. జనవరి 2026లో హీరో స్ప్లెండర్ 324,019 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది జనవరిలో ఇది 259,431 యూనిట్లు. అంటే ఈ బైక్ 24.90 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది దేశంలో అత్యధికంగా అమ్ముడైన మోటార్‌సైకిల్‌గా మారింది.

**రెండవ స్థానంలో ఏ బైక్..**

హీరో స్ప్లెండర్ తర్వాత హోండా షైన్ రెండవ స్థానంలో నిలిచింది. గత నెలలో ఈ బైక్ 161,224 యూనిట్లు అమ్ముడైంది. గత సంవత్సరం అమ్ముడైన 168,290 యూనిట్లు. అంటే గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు 4.20 శాతం స్వల్పంగా తగ్గాయి.

**మూడో స్థానంలో బజాజ్:**

బజాజ్ పల్సర్ గత నెలలో 129,600 యూనిట్లు అమ్ముడుపోయి మూడవ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం ఈ బైక్ 104,081 యూనిట్లు అమ్ముడైంది. అంటే సంవత్సరంతో పోలిస్తే 24.52 శాతం వృద్ధి.

**నాల్గవ స్థానంలో హీరో బైక్:**

హీరో బైక్స్ టాప్ 5లో ఒకటి కాదు. రెండు ఉన్నాయి. జనవరి 2026 లో హీరో ఎఛ్ డీలక్స్ 71,690 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత సంవత్సరం జనవరిలో 62,223 యూనిట్లు అమ్ముడయ్యాయి. అంటే బైక్ కోసం సంవత్సరంతో పోలిస్తే 15.21 శాతం వృద్ధి ఉంది.

# రూ.కోటి సంపాదించడమే మీ కల అయితే ఇంతకు మించిన మార్గం లేదు!




సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (SIP అనేది చిన్న నెలవారీ పెట్టుబడులతో దీర్ఘకాలంలో పెద్ద సంపదను సృష్టించడానికి ఆర్థిక నిపుణులు సూచించే ఉత్తమ మార్గం. SIP ద్వారా మ్యూచువల్ ఫండ్లలో క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, కంపౌండింగ్ శక్తితో గణనీయమైన నిధిని పొందవచ్చు. ప్రతి నెలా చిన్న మొత్తంతో పెద్ద నిధిని నిర్మించాలనుకునే వారికి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (SIP) ఉత్తమ మార్గంగా ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్ SIP ద్వారా క్రమశిక్షణతో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో గణనీయమైన సంపద సృష్టించుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. SIPలో పెట్టుబడి విధానం చాలా సులభం. పెట్టుబడిదారు ప్రతి నెలా ఒక నిర్ణీత మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్‌లో పెట్టాలి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రాబడులు మారుతూ ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో సగటున 12 శాతం వరకు రాబడి పొందే అవకాశముందని నిపుణుల అంచనా. ముఖ్యంగా సమయం ఎక్కువగా ఉంటే కంపౌండింగ్ ప్రభావం వల్ల చిన్న పెట్టుబడులు కూడా భారీ నిధిగా మారే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు ఒక పెట్టుబడిదారు నెలకు రూ.4,000 చొప్పున ~ా~ా చేస్తూ 30 సంవత్సరాలు కొనసాగిస్తే మొత్తం పెట్టుబడి రూ.14.40 లక్షలు అవుతుంది. సగటు 12 శాతం రాబడి వస్తుందని భావిస్తే, కాలపరిమితి ముగిసే సరికి సుమారు రూ.1.23 కోట్ల నిధి సమకూరుతుంది. ఇందులో పెట్టిన మూలధనం కంటే దాదాపు రూ.1.08 కోట్ల వరకు లాభం పొందే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలం పెట్టుబడి పెట్టడం వల్లే ఈ భారీ తేడా వస్తుంది. ఇక త్వరగా లక్ష్యాన్ని చేరుకోవాలనుకునేవారికి కూడా SIPఒక మార్గం. నెలకు రూ.11,000 చొప్పున పెట్టుబడి పెడుతూ 20 సంవత్సరాలు కొనసాగిస్తే మొత్తం పెట్టుబడి రూ.26.40 లక్షలు అవుతుంది. ఇదే 12 శాతం అంచనా రాబడితో చూస్తే, కాలం ముగిసే సమయానికి సుమారు రూ.1.01 కోట్ల నిధి పొందే అవకాశం ఉంది. అంటే దాదాపు రూ.74 లక్షలకుపైగా సంపాదన కేవలం కంపౌండింగ్ ద్వారానే వస్తుంది. అయితే SIPలో రాబడులు మార్కెట్‌కు అనుసంధానంగా ఉంటాయని గుర్తుంచుకోవాలి. కాబట్టి దీర్ఘకాల దృష్టితో, క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడం అత్యంత కీలకం అని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. సరైన ఫండ్ ఎంపిక, ఓపిక, క్రమశిక్షణ ఉంటే చిన్న నెలవారీ పెట్టుబడితోనే పెద్ద ఆర్థిక లక్ష్యాలను చేరుకోవచ్చని వారు చెబుతున్నారు.

# రైల్వేశాఖ పార్శిల్ సేవలు.. ఈ ఒక్క యాప్ మీ ఫోన్‌లో ఉంటే చాలు.. ఇంటి వద్ద నుంచే బుకింగ్..



ఇకపై రైళ్ల ద్వారా సులువుగా పార్శిళ్లు పంపించుకోవచ్చు. ఈ మేరకు ఒక మొబైల్ యాప్‌ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తెచ్చింది. ఈ ఒక్క యాప్ ద్వారా మీరు వేగంగా సులువుగా పార్శిళ్లు ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి పంపించుకోవచ్చు. ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే భారీ శుభవార్త అందించింది. కొత్తగా రైల్ పార్శిల్ బుకింగ్ యాప్‌ను బుధవారం ప్రారంభించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన కార్యక్రమంలో యాప్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ కుమార్ శ్రీవాత్సవ లాంచ్ చేశారు. హైదరాబాద్ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే ఈ యాప్‌ను తయారుచేసింది. దీంతో రైల్వే ప్రయాణికులకు కొత్త సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఇక నుంచి లాజిస్టిక్ సేవలను కూడా ప్రజలు పొందవచ్చు. దీని ద్వారా తక్కువ ఖర్చుతో పార్శిళ్లు పంపించవచ్చు. అంతేకాకుండా పికప్ నుంచి డెలివరీ వరకు అన్నీ మొబైల్ యాప్ ద్వారానే సేవలు పొందవచ్చు.

**ఈ 7 నగరాల్లో సేవలు**

రైల్ పార్శిల్ సర్వీసులు ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, బెంగళూరు, చెన్నైలో అందుబాటులోకి వచ్చాయి. తొలుత హైదరాబాద్ డివిజన్‌లో దీనిని దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ డివిజన్‌లో పైలట్ ప్రాజెక్టుగా రైల్వేశాఖ ప్రారంభించింది. ఇది విజయవంతం కావడంతో ఇప్పుడు అధికారికంగా యాప్‌ను ప్రారంభించి మరిన్ని ప్రాంతాలకు పార్శిల్ సేవలను విస్తరించింది. దీని వల్ల ప్రజలు ఇంటి వద్ద నుంచే సులువుగా తమ పార్శిల్స్ రైళ్ల ద్వారా పంపించుకోవచ్చు. యాప్ ద్వారా పార్శిల్ బుకింగ్ చేసుకోవడంతో పాటు డెలివరీ అయ్యే వరకు ట్రాక్ చేసుకోవచ్చు.

**వ్యాపారులకు కూడా అవకాశం**

ఇక వ్యాపారులు కూడా సులభంగా, వేగంగా పార్శిల్స్ తమ కస్టమర్లకు పంపించుకోవచ్చు. ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మొబైల్ ద్వారా పికప్ కోసం బుకింగ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత కస్టమర్‌కు అందిందా.. లేదా అనేది ట్రాక్ చేసుకోవచ్చు. వన్ స్టాప్ వేదికగా ఈ యాప్ ఉండనుంది. ఇక పరిశ్రమలు, లాజిస్టిక్స్ పార్టనర్లను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ యాప్ ఉపగయోగపడుతుంది. అతి వేగంగా ట్రైన్ల ద్వారా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పార్శిళ్లు పంపించుకోవచ్చని, ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని రైల్వేశాఖ తెలిపింది.

**విప్లవాత్మక నిర్ణయం**

ఈ సందర్భంగా దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ .. విప్లవాత్మక రైల్ పార్శిల్ యాప్‌ను అమలు చేసిన మొదటి జోన్ గా దక్షిణ మధ్యరైల్వే కావడం చాలా గర్వకారణమని అన్నారు. పార్శిల్ వ్యాపారం భారతీయ రైల్వేలో ఇప్పటివరకు కొనసాగుతుందని, ఇప్పుడు డిజిటల్ పరివర్తన కొత్త యుగంలోకి ప్రవేశిస్తోందని ఆయన పేర్కొన్నారు. రైల్ పార్శిల్ యాప్ పార్శిల్ కార్యాలయాన్ని వినియోగదారుల వద్దకు తీసుకువస్తుందని, వివిధ ఫారాలను పూరించడం లేదా పొడవైన క్యూలలో నిలబడవలసిన అవసరాన్ని తొలగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# అనిల్ అంబానీకి ఈడీ బిగ్ షాక్.. రూ.3,716 కోట్ల విలువ చేసే ఇల్లు జప్తు..




అనిల్ అంబానీకి ఈడీ బిగ్ షాకిచ్చింది. బుధవారం ముంబైలోని ఆయన విలాసవంతమైన ఇంటిని ఈడీ జప్తు చేసింది. అలాగే ఫిబ్రవరి 26న విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా వేల కోట్ల విలువ చేసే ఇంటిని అటాచ్ చేసింది. ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీకి ఈడీ బిగ్ షాకిచ్చింది. ఆయన ఇంటికి ఈడీ అటాచ్ చేసింది. అడోబ్ అని పిలవబడే రూ.3,716 కోట్ల విలువ చేసే ఇంటిని అటాచ్ చేస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రిలయన్స్ గ్రూపు కంపెనీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మూడు కేసులు నమోదు చేసింది. అందులో భాగంగా రిలయన్స్ కమ్యూనికేషన్ బ్యాంకు మోసం కేసులో దర్యాప్తులో భాగంగా తాజాగా అనిల్ అంబానీ ఇంటిని జప్తు చేస్తున్నట్లు ఈడీ ప్రకటించింది. ఫిబ్రవరి 26న విచారణకు రావాలని ఆయనను ఆదేశించిది. ఇప్పటివరకు కేసు దర్యాప్తుల్లో భాగంగా ఈడీ రూ.12 వేల కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది.

### 17 అంతస్తులతో ఇల్లు

ప్రస్తుతం ఈడీ జప్తు చేసిన ఇల్లు ముంబైలోని పాలి హిల్ ఏరియాలో ఉంటుంది. దీనిని 17 అంతస్తులతో 66 మీటర్ల ఎత్తున నిర్మించారు. బుధవారం జప్తు చేయడంతో అనిల్ అంబానీకి పెద్ద షాక్ తగిలినట్లు అయింది. అనిల్ అంబానీ ఇంతకుముందు ఒకసారి మనీలాండరింగ్ కేసులో ఈడీ విచారణకు హాజరవ్వగా.. రేపు హాజరైతే రెండోసారి అవుతుంది. మొదటిసారి ఆగస్టు 2025లో ఈడీ ఆయనను విచారణకు పిలిచి ప్రశ్నించింది. ఆయన స్టేట్ మెంట్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద కేసు నమోదు చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రిలయన్స్ కమ్యూనికేషన్ సంస్థపై వచ్చిన బ్యాంకు మోసం, ఆర్థిక అవకతవకలపై వచ్చిన ఫిర్యాదులను దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

### రూ.40 వేల కోట్ల రణ ఎగవేత కేసు

రిలయన్స్ గ్రూప్ కంపెనీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్‌పై రూ.40 వేల కోట్ల రుణ ఎగవేత కేసు నమోదైంది. ఈ కేసులో అనిల్ అంబానీ భార్య టీనా అంబానీకి కూడా ఈడీ సమన్లు జారీ చేసింది. గత వారం ఆమెను విచారణకు హాజరుకావాల్సిందిగా కోరగా.. ఆమె వెళ్లలేదు. దీంతో రెండోసారి సమన్లు జారీ చేశారు. న్యూయార్క్‌లో ఒక విలాసవంతమైన నివాసం కొనుగోలు కేసులో టీనా అంబానీకి సమన్లు ??జారీ చేసినట్లు తెలుస్తోంది.

## కనురెప్పలను అందంగా మలచుకోవాలని అనుకుంటున్నారా. అయితే ఈ చిట్కాలను పాటించండి..!

ముఖం అందంగా కనిపించడంలో కనురెప్పలు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. కనురెప్పలు అందంగా కనిపించడానికి మస్కారా, ఐ లాషెస్ వంటి వాటిని వాడుతూ ఉంటారు. అయితే వీటిలో రసాయనాలు ఎక్కువగా ఉండడం వల్ల కంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.



కనురెప్పలను అందంగా మలచుకోవాలని అనుకుంటున్నారా.. అయితే ఈ చిట్కాలను పాటించండి..

ముఖం అందంగా కనిపించడంలో కనురెప్పలు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. కనురెప్పలు అందంగా కనిపించడానికి మస్కారా, ఐ లాషెస్ వంటి వాటిని వాడుతూ ఉంటారు. అయితే వీటిలో రసాయనాలు ఎక్కువగా ఉండడం వల్ల కంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనురెప్పల వెంట్రుకలు రాలిపోయి పలుచగా తయారయ్యే అవకాశం కూడా ఉంది. వీటికి బదులుగా కొన్ని సహజమైన ఇంటి చిట్కాలను పాటించడం వల్ల కనురెప్పలను నల్లగా, ఒత్తుగా, ఆకర్షణీయంగా మార్చుకోవచ్చు. ఈ చిట్కాలను వాడడం వల్ల కంటికి ఎటువంటి హాని కలగదు. కనురెప్పల అందాన్ని మరింత పెంచే ఇంటి చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

కలబంద జెల్..

కలబంద జెల్ కనురెప్పలకు తేమను అందిస్తుంది. దీనిని కొద్దిగా కనురెప్పలపై రాసి రాత్రంతా అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల కనురెప్పలు ఒత్తుగా, అందంగా తయారవుతాయి. కలబంద జెల్ రాయడం వల్ల కనురెప్పలపై మంట కూడా తగ్గుతుంది. చల్లారిన గ్రీన్ టీని కనురెప్పలపై కాటన్ ప్యాడ్ తో రాయాలి. ఇలా చేయడం వల్ల గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కనురెప్పల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. అంతేకాకుండా గ్రీన్ టీ రాయడం వల్ల అలసిపోయిన కళ్లకు ఉపశమనం లభిస్తుంది. కళ్ల వాపు తగ్గుతుంది. కనురెప్పలు అందంగా కనిపించడానికి మేకప్ వేస్తూ ఉంటారు. ఐ లాషెస్ ను కూడా ఉపయోగిస్తూ ఉంటారు. అయితే వీటిని తొలగించడం ఒక పెద్ద సమస్య అని చెప్పవచ్చు. కనురెప్పలు రుద్దకుండా, లాగకుండా సున్నితంగా మేకప్ ను తొలగించాలి. అప్పుడే కనురెప్పలు బలంగా, ఆరోగ్యంగా ఉంటాయి. కనురెప్పలపై మేకప్ ను తొలగించడానికి ఆయిల్ ఉండే రిమూవర్ లను ఉపయోగించడం మంచిది.

ఆముదం..

కనురెప్పలు ఒత్తుగా తయారవ్వడంలో ఆముదం ఎంతో సహాయపడుతుంది. ఆముదం నూనెలో పోషకాలు, మాయిశ్చరైజింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కనురెప్పల పెరుగుదలను ప్రోత్సహించడంలో, వాటినిబలోపేతం చేయడంలో సహాయపడతాయి. నిద్రించే ముందు ఒక చుక్క ఆముదం నూనెను కనురెప్పలపై సున్నితంగా రాయాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఆముదం నూనె లాగా కొబ్బరి నూనె కూడా కనురెప్పలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. కొబ్బరి నూనె రాయడం వల్ల కళ్ల చుట్టూ ఉండే సున్నితమైన చర్మంపై చికాకు తగ్గుతుంది. రోజూ రాత్రి పడుకునే ముందు కనురెప్పలపై కొద్దిగా కొబ్బరి నూనె రాసి సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కనురెప్పలు, ఆరోగ్యంగా, అందంగా తయారవుతాయి.

విటమిన్ ఇ నూనె..

విటమిన్ ఇ నూనె కూడా కనురెప్పలను బలంగా, ఒత్తుగా చేయడంలో దోహదపడుతుంది. విటమిన్ ఇ క్యాప్సుల్స్ ను కనురెప్పలపై రోజుకు ఒకసారి రాయాలి. ఇలా చేయడం వల్ల కనురెప్పలు ఒత్తుగా తయారవుతాయి. అలాగే రసాయనాలు ఎక్కువగా, కఠినంగా ఉండే మస్కారా వంటి వాటిని వాడడం వల్ల వెంట్రుకలు బలహీనంగా తయారయ్యే అవకాశం ఉంది. కనుక సున్నితంగా, రసాయనాలు తక్కువగా ఉండే మేకప్ ను ఉపయోగించడం మంచిది. వీటితో పాటు ప్రోటీన్, విటమిన్స్, బయోటిన్ ఎక్కువగాఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి వెంట్రుకలను బలంగా తయారు చేయడంలో సహాయపడతాయి. ఇక లాష్ సీరమ్ ను ఉపయోగించడం వల్ల కూడా కనురెప్పలు అందంగా, బలంగా, ఒత్తుగా తయారవుతాయి. అయితే సహజ పదార్థాలు ఉన్న సీరమ్ ను ఉపయోగించే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా సహజ చిట్కాలను ఉపయోగించి కూడా కనురెప్పల అందాన్ని మరింత రెట్టిపు చేసుకోవచ్చు.

## ఒత్తిడిని గుర్తించడమే అసలు సమస్య మహిళల్లో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసా

మహిళల్లో ఒత్తిడి తగ్గించుకోవాలంటే - ఇలా చేయాలంటున్న నిపుణులు!



నేటి తరం ఉద్యోగినుల్లోనే కాదు.. విద్యార్థినులూ, గృహిణుల్లోనూ ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని పలు అధయనాల్లో వెల్లడైంది. కాకపోతే, చాలా మంది దాన్ని అసలు ఒత్తిడిగానే గుర్తించరట. అది పెరిగి తీవ్ర రూపం దాల్చక ముందే గుర్తించి అదుపులో ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఒత్తిడిగా ఉంటే ఎలా లక్షణాలు కనిపిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం!

నిద్ర పట్టదు :

ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారిలో అసలు నిద్రపట్టదంటున్నారు నిపుణులు. ఒకవేళ మితిమీరిన అలసట వల్ల త్వరగానే నిద్రపోయినా అంతే త్వరగా మెలకువ వచ్చేస్తుందని చెబుతున్నారు. లేదంటే, తరచూ పీడకలలతో కలత నిద్రకు గురవుతుంటారని పేర్కొంటున్నారు. ఇలాంటి లక్షణాలు మీలోనూ కనిపిస్తే.. ఏదో ఆందోళన, ఒత్తిడి ఉన్నట్లేనని గుర్తించమని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఆందోళన చెందకుండా పని విభజన చేసుకోవడం, రోజూ కాసేపు ధ్యానం చేయడం వంటివి చేస్తే ప్రాథమిక దశలోనే ఒత్తిడి బారిన పడకుండా ఉంటారని సలహా ఇస్తున్నారు. అలసట లేదా నిద్ర పట్టకపోవడం అనేది ఒత్తిడి శారీరక లక్షణామని ఎశ్రీవజవశ్రీఖఅనఎశ్రీఅఅఅఎ అధ్యయనం పేర్కొంది.

కావాలంటున్న నిపుణులు!

ఆకలిలో మార్పులు :

సాధారణంగా ఒత్తిడి పెరిగే కొద్దీ ఆహారం.. అందులోనూ తీపి పదార్థాలు ఎక్కువగా తినాలనే ఆలోచన కలుగుతుందని ఇప్పటికే ఎన్నో అధ్యయనాల్లో వెల్లడైంది. కానీ, అదే సమయంలో కొంతమంది ఆకలినీ కోల్పోతారని నిపుణులు చెబుతున్నారు. అతిగా ఆకలి వేస్తే తీపి పదార్థాలకు బదులు తాజా పండ్లు, ఖర్జూరం, ఎండు ఫలాలు, నట్స్, మంచినీళ్లు వంటివి తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే, ఆకలి లోపిస్తే వ్యాయామంపై దృష్టి పెట్టాలని సలహా ఇస్తున్నారు. కనీసం ఓ ఇరవై నిమిషాలైనా రోజూ శ్రమ చేయగలిగితే అన్ని సమస్యలూ అదుపులోకి వస్తాయని పేర్కొంటున్నారు. ఒత్తిడి, అది విడుదల చేసే హార్మోన్లు, అధిక కొవ్వు, చక్కెర ప్రభావాలు ప్రజలను అతిగా తినడానికి ప్రేరేపించదని అధ్యయనం పేర్కొంది. అలాగే, కొందరిలో ఒత్తిడి ఆకలిని తగ్గిస్తుందని తెలిపింది.

కోపం ఎక్కువగా రావడం :

స్వతహాగా శాంత స్వభావి అయినా, ఒక్కోసారి పట్టలేనంత కోపం వచ్చేస్తుంది. అందులోనూ నెలసరి వేళల్లోనూ, మెనోపాజ్ దశలోనూ ఈ ఇబ్బంది కాస్త ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వాటితో పాటు సాధారణ సందర్భాల్లోనూ చిన్న విషయానికీ ఎక్కువ కోపం వచ్చేస్తోందా? ప్రతి విమర్శనూ తీవ్రంగా తీసుకుంటున్నారా అయితే ఇది ఒత్తిడి లక్షణమే కావొచ్చంటున్నారు. అలా ఎప్పుడైనా అనిపిస్తుంటే వెంటనే పక్కకు వెళ్లమని సూచిస్తున్నారు. దాన్ని ప్రదర్శించడానికి ముందు ఓ పుస్తకంలో రాయాలని సలహా ఇస్తున్నారు. ఈ స్ట్రెస్ నుంచి బయటపడాలంటే కాసేపు చెప్పుల్లేకుండా బాల్కనీ, ఇసుక, నీళ్లు, గడ్డి ఇలా ఎక్కడైనా నడవాలని సూచిస్తున్నారు. లేకుంటే, ఐదు నుంచి ఆరు సార్లు దీర్ఘంగా శ్వాస తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఇవన్నీ చేసినా ఫలితం లేదంటే కచ్చితంగా సైకాలజిస్ట్ లేదా సైకియాట్రిస్ట్ని కలిస్తే మంచిదంటున్నారు. వాళ్లు తగిన చికిత్స మీకు అందిస్తారని తెలియజేస్తున్నారు. కాసేపు ప్రశాంతంగా ప్రకృతిలో నడవడం, ధ్యానం, సంగీతం వినడం, పుస్తక చదవడం, డ్యాన్స్ చేయడం ఇలా మనకు ఇష్టమైన పనులను చేయడం లాంటివి దోహదపడతాయని అంటున్నారు. కనీసం 20 నుంచి 30 నిమిషాలు ప్రకృతిలో నడవడం వల్ల కార్టిసాల్ స్థాయిలు ఎక్కువగా తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది. దీంతో ఒత్తిడి తగ్గుతుందని చెబుతుంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఒత్తిడిని గుర్తించడమే అసలు సమస్య - మహిళల్లో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసా

### మహిళల్లో ఒత్తిడి తగ్గించుకోవాలంటే ఇలా చేయాలంటున్న నిపుణులు!



నేటి తరం ఉద్యోగినుల్లోనే కాదు.. విద్యార్థినులూ, గృహిణుల్లోనూ ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని పలు అధయనాల్లో వెల్లడైంది. కాకపోతే, చాలా మంది దాన్ని అసలు ఒత్తిడిగానే గుర్తించరట. అది పెరిగి తీవ్ర రూపం దాల్చక ముందే గుర్తించి అదుపులో ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఒత్తిడిగా ఉంటే ఎలా లక్షణాలు కనిపిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం!

నిద్ర పట్టదు :

ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారిలో అసలు నిద్రపట్టదంటున్నారు నిపుణులు. ఒకవేళ మితిమీరిన అలసట వల్ల త్వరగానే నిద్రపోయినా అంతే త్వరగా మెలకువ వచ్చేస్తుందని చెబుతున్నారు. లేదంటే, తరచూ పీడకలలతో కలత నిద్రకు గురవుతుంటారని పేర్కొంటున్నారు. ఇలాంటి లక్షణాలు మీలోనూ కనిపిస్తే.. ఏదో ఆందోళన, ఒత్తిడి ఉన్నట్లేనని గుర్తించమని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఆందోళన చెందకుండా పని విభజన చేసుకోవడం, రోజూ కాసేపు ధ్యానం చేయడం వంటివి చేస్తే ప్రాథమిక దశలోనే ఒత్తిడి బారిన పడకుండా ఉంటారని సలహా ఇస్తున్నారు. అలసట లేదా నిద్ర పట్టకపోవడం అనేది ఒత్తిడి శారీరక లక్షణామని ఎశ్రీవజవశ్రీఖఅనఎశ్రీఅఅఅఎ అధ్యయనం పేర్కొంది.

కావాలంటున్న నిపుణులు!

ఆకలిలో మార్పులు : సాధారణంగా ఒత్తిడి పెరిగే కొద్దీ ఆహారం.. అందులోనూ తీపి పదార్థాలు ఎక్కువగా తినాలనే ఆలోచన కలుగుతుందని ఇప్పటికే ఎన్నో అధ్యయనాల్లో వెల్లడైంది. కానీ, అదే సమయంలో కొంతమంది ఆకలినీ కోల్పోతారని నిపుణులు చెబుతున్నారు. అతిగా ఆకలి వేస్తే తీపి పదార్థాలకు బదులు తాజా పండ్లు, ఖర్జూరం, ఎండు ఫలాలు, నట్స్, మంచినీళ్లు వంటివి తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే, ఆకలి లోపిస్తే వ్యాయామంపై దృష్టి పెట్టాలని సలహా ఇస్తున్నారు. కనీసం ఓ ఇరవై నిమిషాలైనా రోజూ శ్రమ చేయగలిగితే అన్ని సమస్యలూ అదుపులోకి వస్తాయని పేర్కొంటున్నారు. ఒత్తిడి, అది విడుదల చేసే హార్మోన్లు, అధిక కొవ్వు, చక్కెర ప్రభావాలు ప్రజలను అతిగా తినడానికి ప్రేరేపిందని అధ్యయనం పేర్కొంది. అలాగే, కొందరిలో ఒత్తిడి ఆకలిని తగ్గిస్తుందని తెలిపింది.

కోపం ఎక్కువగా రావడం :

స్వతహాగా శాంత స్వభావి అయినా, ఒక్కోసారి పట్టలేనంత కోపం వచ్చేస్తుంది. అందులోనూ నెలసరి వేళల్లోనూ, మెనోపాజ్ దశలోనూ ఈ ఇబ్బంది కాస్త ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వాటితో పాటు సాధారణ సందర్భాల్లోనూ చిన్న విషయానికీ ఎక్కువ కోపం వచ్చేస్తోందా? ప్రతి విమర్శనూ తీవ్రంగా తీసుకుంటున్నారా అయితే ఇది ఒత్తిడి లక్షణమే కావొచ్చంటున్నారు. అలా ఎప్పుడైనా అనిపిస్తుంటే వెంటనే పక్కకు వెళ్లమని సూచిస్తున్నారు. దాన్ని ప్రదర్శించడానికి ముందు ఓ పుస్తకంలో రాయాలని సలహా ఇస్తున్నారు. ఈ స్ట్రెస్ నుంచి బయటపడాలంటే కాసేపు చెప్పుల్లేకుండా బాల్కనీ, ఇసుక, నీళ్లు, గడ్డి ఇలా ఎక్కడైనా నడవాలని సూచిస్తున్నారు. లేకుంటే, ఐదు నుంచి ఆరు సార్లు దీర్ఘంగా శ్వాస తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఇవన్నీ చేసినా ఫలితం లేదంటే కచ్చితంగా సైకాలజిస్ట్ లేదా సైకియాట్రిస్ట్ని కలిస్తే మంచిదంటున్నారు. వాళ్లు తగిన చికిత్స మీకు అందిస్తారని తెలియజేస్తున్నారు. కాసేపు ప్రశాంతంగా ప్రకృతిలో నడవడం, ధ్యానం, సంగీతం వినడం, పుస్తక చదవడం, డ్యాన్స్ చేయడం ఇలా మనకు ఇష్టమైన పనులను చేయడం లాంటివి దోహదపడతాయని అంటున్నారు. కనీసం 20 నుంచి 30 నిమిషాలు ప్రకృతిలో నడవడం వల్ల కార్టిసాల్ స్థాయిలు ఎక్కువగా తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది. దీంతో ఒత్తిడి తగ్గుతుందని చెబుతుంది.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## కండరాలు బలంగా ఉండాలా - నిపుణులు సూచిస్తున్న డైట్ టిప్స్ ఇవే!

### పోషకాహారంతో పాటు వ్యాయామం తప్పనిసరి- మెనూలో వీటిని చేర్చుకుంటే మంచిదంటున్న నిపుణులు!



మనం రోజూ రకరకాల పనులు చేస్తుంటాం. నడవటం వంటి తేలికైన పనుల దగ్గర నుంచి బరువులు ఎత్తటం వంటి కష్టమైన పనుల వరకూ ఎన్నెన్నో చేస్తుంటాం. వీటి అన్నింటినీ సజావుగా చేయాలంటే కండరాలు బలంగా ఉండటం ఎంతో అవసరం. కానీ, వయసు మీద పడుతున్న కొద్దీ మన కండరాల బలం కూడా తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, కొంతమంది బరువు ఎక్కువగా ఉండటం వల్ల కండరబలం క్షీణిస్తుందని అంటున్నారు. ఈ క్రమంలో కండరాల సామర్థ్యం పెరగాలంటే ఎలాంటి డైట్ తీసుకోవాలో నిపుణులు వివరిస్తున్నారు. అది ఇప్పుడు తెలుసుకుందాం!

కండరాల క్షీణతకు కారణాలు :

మధ్యవయసు నుంచి ఏటా 1-2 శాతం చొప్పున కండరాలు క్షీణిస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా 80 ఏళ్లు వచ్చేసరికి సుమారు 40 శాతం కండరాల మోతాదు తగ్గిపోవచ్చని అంటున్నారు. ఈ క్రమంలో శారీరక శ్రమ లేకపోవటం, టెస్టొస్టెరాన్, గ్రోత్ హార్మోన్ వంటి హార్మోన్లు తగ్గటం, వయసుతో పాటు శరీరంలో తలెత్తే వాపు ప్రక్రియ.. ప్రొటీన్ తగినంత తీసుకోకపోవటం వంటివన్నీ కండరాల క్షీణతకు దారితీస్తుంటాయని పేర్కొంటున్నారు. కాలి కండరాలు బలహీనమైతే నడక వేగం తగ్గడంతో పాటు కింద పడిపోయే ముప్పు పెరుగుతుందంటున్నారు నిపుణులు. అయితే, కండరాలకు కాసింత పని చెప్పటం, సమతులాహారం తీసుకోవటం ద్వారా దీన్ని నెమ్మదింపజేసుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా, మధ్యవయసు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిదట.

బలోపేతానికి ఏం చేయాలి :

బరువు ఎక్కువగా ఉన్నవారు అదుపులో ఉండటంతో పాటు కొవ్వు శాతాన్ని తగ్గించుకుని కండరాల దృఢత్వాన్ని పెంచుకోవాలంటున్నారు ప్రముఖ పోషహాకార నిపుణులు డాక్టర్ లతాశశి. ఇందుకు పోషకాహారం ఒక్కటే సరిపోదని చెబుతున్నారు. బ్రిస్క్ వాకింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు వారానికి 4-5 రోజులు 30 నిమిషాల పాటు తప్పనిసరిగా చేయాలని అంటున్నారు. ఇవి చేస్తూనే క్యాలరీలు తక్కువ, ప్రొటీన్ ఎక్కువగా ఉంటే.. బ్రౌన్ రైస్, మిల్లెట్స్ తో చేసిన చపాతీ, పప్పు దినుసులు, పనీర్, సోయా వంటి వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే, ఆకుకూరలు, కాయగూరల్ని తక్కువ నూనెతో వండి తినాలని సలహా ఇస్తున్నారు. చికెన్, చేపలు, గుడ్డు ఆహారంలో తప్పనిసరిగా ఉండాలని తెలియజేస్తున్నారు. అలాగే, రోజూ తినే ఆహారంలో ఆయిల్ నాలుగు టీస్పూన్లకు మించనీయొద్దని పేర్కొంటున్నారు. మైదా, బేకరీ పదార్థాలు, రిఫైన్డ్ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని అంటున్నారు. సుమారు 124 గ్రా. చొప్పున పండ్లు, సలాడ్లు రోజూ తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుందని చెబుతున్నారు. నట్స్, సీడ్స్ ను మితంగా తీసుకోవాలని వివరిస్తున్నారు. వీటితో పాటు 7-8 గంటలు నిద్ర అవసరమని సూచిస్తున్నారు. రోజూ 3 లీటర్లు నీళ్లు తప్పనిసరిగా తాగాలని సలహా ఇస్తున్నారు.

నెమ్మదిగా కదులుతూ, కదలికలపై మనసు పెట్టి చేసే యోగా, తాయ్ చీ వంటి సంప్రదాయ పద్ధతులు కూడా ఎంతో మేలు చేస్తాయని అష్ట్రం.బని అధ్యయనం పేర్కొంది. ఇవి కండరాలను, కీళ్లను బలోపేతం చేయటంతో పాటు శరీరం తూలిపోకుండానూ కాపాడతాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, మానసిక ప్రశాంతత కూడా చేకూరుతుందని చెబుతున్నారు. కండరాల బలం పెరగటానికి బరువులను వ్యతిరేక బలాన్ని తట్టుకునే వ్యాయామాలు బాగా ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల శక్తిని బట్టి బరువులు ఎత్తటం, సాగే బ్యాండ్ల వంటి పరికరాలతో వ్యాయామాలు చేయడం మేలంటున్నారు. ముందు చిన్న బరువులతో ప్రారంభించి, క్రమంగా పెంచుకుంటూ రావాలని సూచిస్తున్నారు. దీంతో తుంటి, మోకాలు, మడమలు, భుజాల కండరాలు బలోపేతమవుతాయని పేర్కొంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఈ సప్లిమెంట్లను మీరు తరచూ వాడుతున్నారా.. అయితే జాగ్రత్త.. హెచ్చరిస్తున్న వైద్యులు..

ఈ మధ్యకాలంలో చాలా మంది సప్లిమెంట్స్ మీద ఆధారపడుతున్నారు. ఆరోగ్యాన్ని పెంచడానికి , పోషక అంతరాలను పూరించడానికి అనేక వనమూలికలను తీసుకుంటున్నారు. ఇవన్నీ కూడా సహజమైనవి, సురక్షితమైనవి అని లేబుల్ చేయబడి ఉంటున్నాయి. దీంతో వీటిని ఉపయోగించే వారు ఇవన్నీ కూడా సురక్షితమైనవి అని భావిస్తున్నారు.

ఈ సప్లిమెంట్లను మీరు తరచూ వాడుతున్నారా.. అయితే జాగ్రత్త.. హెచ్చరిస్తున్న వైద్యులు..

ఈ మధ్యకాలంలో చాలా మంది సప్లిమెంట్స్ మీద ఆధారపడుతున్నారు. ఆరోగ్యాన్ని పెంచడానికి , పోషక అంతరాలను పూరించడానికి అనేక వనమూలికలను తీసుకుంటున్నారు. ఇవన్నీ కూడా సహజమైనవి, సురక్షితమైనవి అని లేబుల్ చేయబడి ఉంటున్నాయి. దీంతో వీటిని ఉపయోగించే వారు ఇవన్నీ కూడా సురక్షితమైనవి అని భావిస్తున్నారు. కానీ లేబుల్ చేయబడిన మాత్రాన ఇవన్నీ సురక్షితం కావనీ వైద్యులు చెబుతున్నారు. వీటిని వాడడం వల్ల కాలేయం, మూత్రపిండాలు దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఈ మందులు ముఖ్యమైన అవయవాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయని వైద్యులు తెలియజేస్తున్నారు. సప్లిమెంట్స్, మూలికా మందులు అందరికీ సురక్షితం కావని ఇవి ఒక్కొక్కరిపై ఒక్కోలా ప్రభావం చూపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. చాలా మంది ఎక్కువగా ఉపయోగించే కొన్ని రకాల సప్లిమెంట్స్, మూలికలు శరీరంపై ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.



గ్రీన్ టీ క్యాప్సూల్స్..

గ్రీన్ టీ ని చాలా మంది తాగుతూ ఉంటారు. ఒక కప్పు గ్రీన్ టీ తాగడం సురక్షితమైనదే. అయితే గ్రీన్ టీ ని సులభంగా తయారు చేసి తీసుకోవడానికి చాలా మంది క్యాప్సుల్స్ ను ఉపయోగిస్తున్నారు. అయితే ఈ క్యాప్సుల్స్ లో అధిక స్థాయిల్లో కాటెకిన్లు ఉంటాయి. ముఖ్యంగా అధిక మొత్తంలో ఉండే జు+జ+ కాలేయ మంటను, తీవ్రమైన కాలేయ అనారోగ్యాన్ని కలిగిస్తుంది. కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడే వారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. కనుక గ్రీన్ టీ క్యాప్సుల్స్ ను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

ప్రోటీన్ పౌదర్లు..

అలాగే రోజూ వ్యాయామం చేసేవారు ప్రోటీన్ పౌదర్లను ఎక్కువగా తీసుకుంటారు. కానీ వీటిని వైద్యుడిని సంప్రదించకుండా ఎక్కువగా తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో నైట్రోజన్ వ్యర్థాలు ఎక్కువగా తయారవుతాయి. ఈ వ్యర్థాలను బయటకు పంపించడానికి మూత్రపిండాలు అదనంగా పని చేయాల్సి వస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడడం వల్ల వాటి పనితీరు మందగించడంతో పాటు మూత్రపిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కండరాల పెరుగుదలకు ప్రోటీన్ పౌడర్ అవసరమైనప్పటికి దీనిని అతిగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

విటమిన్ సప్లిమెంట్లు..

కొవ్వులో కరిగే విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి వాటిని కూడా ఈ మధ్య కాలంలో చాలా మంది తీసుకుంటున్నారు. ఈ విటమిన్లు కొవ్వు కణజాలాల్లో పేరుకుపోతాయి. వీటిని ఎక్కువగా ఎక్కువగా తీసుకోవడం వల్ల కొవ్వు కణజాలల్లో అధికంగా నిల్వ చేయబడతాయి. ముఖ్యంగా విటమిన్ ఎ ను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. మూత్రపిండాల వ్యాధులు ఉన్న వారు వైద్యుడిని సంప్రదించకుండా ఈ విటమిన్లను తీసుకోకపోవడమే మంచిది. అలాగే ఐరన్ సప్లిమెంట్స్ వాడకం కూడా పెరిగిందని చెప్పవచ్చు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల కణజాలాల్లో ఐరన్ పేరుకుపోయి హిమోక్రోమాటోసిస్ అనే పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. దీని వల్ల అవయవాల పనితీరు తగ్గుతుంది. దీర్ఘకాలిక నష్టం కలుగుతుంది. అలాగే కాంఫ్రే( సొరక చెట్టు) వంటి హెర్బల్ మూలికలను ఉపయోగించే వారు కూడా జాగ్రత్తగా ఉండాలి. వీటిలో కాలేయానికి తీవ్రమైన నష్టాన్ని కలిగించే సమ్మేళనాలు ఉంటాయి. ఈ మూలికలను అధికంగా తీసుకోవడం వల్ల కాలేయం తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుంది.

అతిమధురం వేర్లు..

లికోరైస్ రూట్ ను కూడా కొన్ని రకాల నివారణలల్లో ఉపయోగిస్తారు. దీనిని అధికంగా వాడడం వల్ల పొటాషియం స్థాయిలు తగ్గుతాయి. రక్తపోటు తగ్గుతుంది. మూత్రపిండాలు, గుండె జబ్బులతో బాధపడే, అంతర్లీన ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ఇది మరింత ప్రమాదకరంగా ఉంటుంది. అదే విధంగా డిటాక్స్, కొవ్వును కరిగించే సప్లిమెంట్స్ త్వరిత ఫలితాలను ఇస్తాయి. అయితే ఇవి కాలేయ జీవక్రియ ప్రక్రియను, మూత్రపిండాల వడపోత ప్రక్రియను మందగించేలా చేస్తాయి. వీటిని అధికంగా వాడడం వల్ల కాలేయంపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. కాలేయ వ్యాధులు ఉన్నవారు మరింత ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. సప్లిమెంట్స్ ను, మూలికలను తీసుకోవడం మంచిదే అయినప్పటికీ వీటిని తగిన మోతాదులో వైద్యుడి సూచనల మేరకు ఉపయోగించడం మంచిది. సప్లిమెంట్స్ ను అధికంగా ఉపయోగించడం వల్ల కాలేయం, మూత్రపిండాలతో పాటు శరీర ఆరోగ్యం కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది కనుక వీటిని తగిన మోతాదులో వైద్యుడిని సంప్రదించిన తరువాత ఉపయోగించడం మంచిది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com